విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

కేంద్రంలో బీజెపి, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాల ఓటమే ధ్యేయం

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీఎస్ఎన్

విశాలాంధ్ర-పాయకరావుపేట రూరల్: కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాల ఓటమే ధ్యేయంగా ప్రజల గోడు విని పరిష్కారానికై ప్రభుత్వం నుండి ఒత్తిడి తెచ్చే దిశగా ఈనెల 14వతేదీ నుండి దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న పాదయాత్ర, ప్రచారాలతోపాటు ఆంధ్ర రాష్ట్రంలో కూడా ఈనెల 14వ తేదీ నుండి వచ్చే నెల 15వ తేదీవరకు ప్రచార ఆందోళన కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణ మూర్తి వెల్లడించారు. సీపీఐ అనకాపల్లి జిల్లా కార్యవర్గం, జిల్లా సమితి సమావేశం పట్టణంలోని పాండురంగస్వామి కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సమావేశంలో జేవీ సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో ఉన్న వైసీపీ ప్రభుత్వాల వల్ల ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. దాడులు, అత్యాచారాలు, హత్యలు పెరిగిపోయాయని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు గడుస్తున్నా దళిత, గిరిజనులపై దాడు లు, హత్యలు, అత్యా చారాలు జరుగుతునే ఉన్నాయని తెలి పారు. వారు పెట్టిన కేసుల్లో ఎటువంటి న్యాయం జరగటం లేదని వాకపల్లి ఘటనలో కోర్టు ఇచ్చిన తీర్పు ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, జిల్లా సహాయ కార్యదర్శులు మాకిరెడ్డి రామునాయుడు, రాజాన దొరబాబు, కార్యవర్గ సభ్యులు రావు వెంకట జగ్గారావు, డీసీహెచ్ క్రాంతి, గురుబాబు, అప్పలరాజు, బందుల సుబ్బలక్ష్మి, పాయకరావుపేట, నక్కపల్లి మండల కార్యదర్శులు వెలుగుల అర్జున్‌రావు, చీడిపల్లి అజయ్‌పార్థ, యెలిపే రాజాబాబు, ఫణి తదితరులు పాల్గొన్నారు.

నిర్భాగ్య పిల్లల పాలిట వరం మిషన్ వాత్సల్య

ఏజెన్సీ గిరిజన సంతలో ప్రచారం చేస్తున్న సీఆర్పీఎఫ్

విశాలాంధ్ర-అరకులోయ: దేశంలో నిస్సహాయ స్థితిలో ఉన్న పిల్లల పాలిట వరం వంటిది మిషన్ వాత్సల్య పథకమని అల్లూరి సీతారామరాజు జిల్లా చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (సీఆర్పీఎఫ్) కన్వీనర్ డాక్టర్ బాకా లవకుశ అన్నారు. మండలంలోని లోతేరు పంచాయితీ శనివారం సంతలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక (సిఆర్పీఎఫ్) ఆధ్వర్యాన ఇటీవల ప్రవేశపెట్టిన మిషన్ వాత్సల్య పథకంపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి కాని, తండ్రి కాని లేని,లేదా విడాకులు తీసుకున్న 18 సంవత్సర లోపు ఉన్న అనాథ, నిర్భాగ్య పిల్లలను ఆదుకోవడానికి, వారి భవిష్యత్‌కు ఈ పథకం ద్వారా ఆర్థిక మేలు జరగనుందన్నారు. ఈ పథకంలో చేరాలనుకొనేవారు గ్రామీణ ప్రాంత వాసులకు వార్షికాదాయం రూ.72 వేలు పట్టణ ప్రాంతల వాసులకు రూ.96 వేలు మించరాదన్నారు. జిల్లాలో ఈ పథకం వల్ల బాలలకు ఉప యుక్తతపై సిఆర్పీఎఫ్ విస్తృ తంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమానికి ముఖ్యాతిదిగా హాజరైన లోతేరు పంచాయితీ సర్పంచి గుబ్బాయి కళావతి మాట్లాడుతూ ప్రతి ఇంటింటికి ఈ సమాచారం చేరేలా వాలంటీర్లు, అంగన్వాడీ టీచర్, ఆయాలు, ఆశ వర్కర్లు తనవంతు బాధ్యతగా పనిచేయలన్నారు. దరఖాస్తును ఏప్రిల్ 15లోగా సంబందిత కార్యలయలో సమర్పించాలన్నారు. దగ్గరలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలతో పాటు ఐసిడిఎస్ సిడిపిఒ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో సూపర్ సర్పంచి గుబ్బాయి శ్రీరామ్, వైస్ సర్పంచి, ఆశవర్కర్లు అంగన్వాడి ఆయలు గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు సామూహిక సీమంతాలు

విశాలాంధ్ర-కె.కోటపాడు: శ్రీసత్య సాయి సంస్థల ఆధ్వర్యంలో మండలంలోని కె.సంతపాలెంలో శనివారం శ్రీ రామాలయంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. గ్రామంలో ఐదుగురు గర్భిణులకు శ్రీ సత్యసాయి భజన మండలికి చెందిన మహిళా భక్తులు సీమంతాలు చేశారు. కార్యక్రమంలో శ్రీసత్యసాయి సంస్థల జిల్లా సేవాదళ్ సమన్వయకర్త కశిరెడ్డి అప్పలనాయుడు, భజన మండళ్ళ మండల ఇంచార్జి కన్నూరు అప్పలనాయుడు, కె.కోటపాడు సమితి కన్వీనరు బండారు నారాయణ పాత్రుడు, బాలవికాస్ గురువు సర్వశుద్ధి మాధురి, సాయి భక్తులు కశిరెడ్డి సన్యాశినాయుడు, కశిరెడ్డి నాగమయ్య, వెన్నల లక్ష్మీ, అంగన్వాడీ కార్యకర్త పి.భవానీ గ్రామస్తులు పాల్గొన్నారు.

సమాజ అభివృద్ధిలో మహిళలదే కీలక పాత్ర

విశాలాంధ్ర-గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 92వ వార్డు పద్మనాభనగర్‌లో పద్మనాభ నగర్ పొదుపు సంఘాల సమాఖ్య (ఎస్-ఎల్ఎఫ్ టు) కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద వరపు సోములు విచ్చేసి సమావేశ నుద్దేశించి మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళలదే కీలక పాత్ర అన్నారు. మహిళ కుటుంబానికి మూల స్తంభం వంటిదని ఆమె ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం సంతోషంగా ఉంటుందని రాష్ట్ర యువశక్తి అవార్డు గ్రహీత, మహిళా సమాఖ్య గౌరవ అధ్యక్షులు నందవరపు సోములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ పురోగతి, అభివృద్ధిలో స్త్రీ ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. ఆడపిల్లల పట్ల వివక్ష చూపరాదని ప్రతి కుటుంబం తమ పిల్లలను చక్కగా చదివించాలన్నారు. అనంతరం సమాఖ్య లీడర్లు ఎన్.వరలక్ష్మి, ఏ.అరుణ కుమారి, కె కాసులమ్మ తదితరులు ప్రసంగిస్తూ రుణాలను ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటూ వారి వ్యాపార అభివృద్ధి జరుగుతుందో ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం సమాఖ్య లీడర్లను నందవరపు సోములు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు మహిళలు అందరూ పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైకాపా ది

ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి బాలయ్య

విశాలాంధ్ర-జీకేవీధి: రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైకాపా ప్రభుత్వానిదని ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు, జగనన్నే మా నమ్మకం కార్యక్రమం బెన్నవరం పంచాయతీ కేంద్రంలో ఆ పంచాయతీ సర్పంచ్ బచ్చల సన్యాసమ్మ, సచివాలయ కన్వీనర్ బచ్చల బొజ్జన్న దొర ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంపీపీ అనూష దేవి, జడ్పీటీసీ బాలయ్యలు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ప్రజల సంక్షేమం చూసే ప్రభుత్వం అన్నారు. రాజకీయ పార్టీలతో ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైకాపా అన్నారు. ఇటువంటి ప్రభుత్వాన్ని మరలా అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

విల్లూరి సేవలకు గౌరవ డాక్టరేట్

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీ మేజిక్ ఆర్ట్స్ యునివర్సిటీ, మేజిక్ బుక్ రికార్డ్స్ వారిచే వైద్య ఆరోగ్య సేవలు సామాజిక సేవలు విభాగంలో విల్లూరి సత్యనారాయణ కు గౌరవ డాక్టరేట్ , లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు, న్యూ డిల్లీ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో యునివర్సిటీ వారు అందజేశారు, విల్లూరి సత్యనారాయణ గ్రామీణ వైద్యుడుగా సుమారు 40 సంవత్సరాలుగా పేద ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందిస్తూ, ప్రపంచ స్థాయిలో పేరొందిన రెడ్ క్రాస్ సొసైటీ, సెయింట్ జాన్ అంబులెన్స్, సంస్థల ద్వారా అనేక ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, ప్రభుత్వ ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషించి, రాష్ట్ర స్థాయి గ్రామీణ వైద్య సంఘాని అధ్యక్షులుగా రాష్ట్ర ఫెడరేషన్ కు ఉపాధ్యక్షులు గా పని చేస్తూ కోవిడ్ కష్ట కాలంలో కరొనా వ్యాధి పై గ్రామీణ ప్రజలకు అవగాహన కలిగిస్తూ అనేక ఉచిత సేవలు అందించారు, ఈ సందర్భంగా పలువురు అభిమానులు విల్లూరి సేవలను గుర్తించి డాక్టరేట్ పట్టా ఇవ్వడం గ్రామీణ వైద్యులకే గర్వకారణం అని కొనియాడారు.

కాలువను సైతం ఆక్రమిస్తున్న కబ్జాదారులు

వర్షాకాలంలో నీరు వెళ్లే మార్గం లేక...

విశాలాంధ్ర-ఆనందపురం: మండలంలో బంటుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న కాలనీ వద్ద ఉన్న కాలువను కొంతమంది ఆక్రమణదారులు నీరు ప్రవహించే వర్షాధారమైన కాలువను కూడా వదిలి పెట్టడం లేదు. కాలువను కబ్జాచేయడంతో సరిపెట్టగా అందులో ఇంటికి సంబంధించిన, అలాగే జనసంచారం ఎక్కువ ఉండే రోడ్డు పక్కనే మలమూత్ర విసర్జన గదులు అక్రమంగా నిర్మిస్తున్నారు. ఈ ప్రభుత్వ కాలువ ను ఆక్రమించడం వల్ల వర్షాకాలం నీరు వెళ్లడానికి సరైన మార్గం లేక, ప్రజలు ఇబ్బంది పడాల్సి వస్తోంది. కబ్జాదారులు వారి సొంత ప్రయోజనాల కోసం కాలును కబ్జా చేసి రాత్రికి రాత్రి లెట్రిన్ ట్యాంకులు ఏర్పాటు చేస్తున్నారు. దీని వల్ల భవిష్యత్తులో వర్షపు నీరు ప్రవహించడానికి కాలువలు లేకుండా పోతాయి, ఇక్కడ ఇలాంటి నిర్మాణాలు చేపట్ట కుండా ఉండాలని సంబంధిత అధికారులకు సమాచారం అందించిన కూడా పట్టించుకోవడం లేదని, నిర్లక్ష్యంవహిస్తున్నారని, ఇకనైనా ఇలాంటి సమస్యలపై దృష్టి సారించాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

జిల్లా ఎస్పీ గా తుహిన్ సిన్హా

విశాలాంధ్ర-పాడేరు: స్థానిక అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా ఎస్పీగా తుహిన్ సిన్హా ఐపీఎస్ ల బదిలీలో భాగంగా ఇక్కడే అదనపు ఎస్పీ ఎడ్మిన్ గా పని చేసిన ఆయనను పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. నూతన జిల్లాలో సంవత్సర కాలం పనిచేసిన ఎస్పీ సతీష్ కుమార్ ను కాకినాడ ఎస్పీగా బదిలీ చేశారు.

అల్లు అర్జున్ జన్మదిన సందర్భంగా

చిన్నపిల్లల ఆశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర - అనకాపల్లి: ఐ కాన్ స్టార్ అల్లు అర్జున్ జన్మదిన సందర్భంగా మండలంలో వెంకుపాలెం గ్రామం లో ఉన్న దయా చిల్డ్రన్స్ హెూమ్ చిన్నపిల్లల ఆశ్రమంలో అల్లు అర్జున్ ఫ్రాన్స్ స్టంట్ మాస్టర్ బద్రి టీం సభ్యులు గొంతిన శివ శంకర్ ఆధ్వర్యంలో సుమారు వందమంది పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అల్లు అర్జున్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. అల్లు అర్జున్ జన్మదిన సందర్భంగా గత వారం రోజులు నుంచి అనకాపల్లి నియోజకవర్గంలో అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించమని చెప్పారు. అందులో భాగంగా ఈరోజు వెంకుపాలెం గ్రామం లో ఉన్న అనాథాశ్రమం లో పిల్లల మధ్య కేక్ కటింగ్ చేసి, అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టంట్ మాస్టర్ బద్రి టీం సభ్యులు, కుమార్, గంగాధర్, సత్తిబాబు, అనకాపల్లి నియోజకవర్గం అల్లు అర్జున్, మెగా ఫ్యాన్స్ పాల్గొన్నారు

15 నుండి సిపిఐ నియోజకవర్గాల పాదయాత్ర

విశాలాంధ్ర-పెందుర్తి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన వ్యక్తం చేస్తూ ఏప్రిల్ 14 నుంచి మే 15 వరకూ సిపిఐ చేపట్టనున్న నియోజకవర్గాల పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. జీవీఎంసీ 97వ వార్డు, సుజాతనగర్ సమీపంలోని గిరి ప్రసాద్‌నగర్ లో జరిగిన పెందుర్తి ఏరియా సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. పెందుర్తి మండల ప్రాంతంలో గ్రామీణ, వార్డు లలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజా సమస్యలు తెలుసుకోవటమే లక్ష్యంగా ఈ పాదయాత్ర జరుగుతుందన్నారు. జిల్లా కౌన్సిల్ సభ్యులు వై రాంబాబు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి జగన్ అన్నే మా భవిష్యత్తూ నినాదంతో ప్రజలని మోసం చేసేందుకు మరోసారి తెర లేపారని. కార్యక్రమంలో పెందుర్తి ఏరియా పార్టీ సభ్యులు వై. త్రినాథ్, మండల కార్యదర్శి అసిరి నాయుడు, రమణ, రాము, అన్నపూర్ణ పాల్గొన్నారు.

విశాఖ నగర పోలీస్ కమిషనర్ గా త్రివిక్రమ్ వర్మ

డీసీపీ గా విద్యాసాగర్ నాయుడు

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు మరో ఏడాది కాలం ఉన్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే ఐఏఎస్ అధికారులను బదిలీ చేసిన ప్రభుత్వం, తాజాగా ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. విశాఖ నగర పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహించిన సిహెచ్ శ్రీకాంత్ ను సిఐడి ఐజిగా గుంటూరు కు బదిలీ చేసింది. నూతన పోలీస్ కమిషనర్ గా త్రివిక్రమ్ వర్మను నియమించింది. డిసిపిగా విద్యాసాగర్ నాయుడు కు విశాఖ కమిషనరేట్ లో పోస్టింగ్ దక్కింది. పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీగా పనిచేస్తున్న విద్యాసాగర్ నాయుడు డిసిపి గా ఇక్కడ నియమితులయ్యారు. నూతన సిపిగా నియమితులైన త్రివిక్రమ్ వర్మ గతంలో నగర డిసిపి గా పనిచేశారు. 2005 ఐపీఎస్ బ్యాచ్ కి చెందిన త్రివిక్రమ్ వర్మ విశాఖ నగరంలో శాంతి భద్రతల పరిరక్షణలో నిర్వహణలో డిసిపి గా గతంలో ఎంతో శ్రమించి పనిచేశారు. దీంతో ఆయనకు విశాఖ నగర పోలీస్ కమిషనర్ గా పదోన్నతి లభించడంపై పోలీస్ వర్గాల్లో ఆనందం వ్యక్తం అయింది. 39 మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీలు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జరిగాయని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే 56 మంది ఐఏఎస్‌లను బదిలీ చేసిన ప్రభుత్వం ఇప్పుడు తాజాగా మళ్లీ రెండు రోజుల్లోనే జీవోలను ఏపీ ప్రభుత్వం జారీ చేసింది.

అప్పన్న ఆలయంలో భక్తుల బాధలు పట్టవా?

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్యదైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారి ఆలయం భక్తజన సంద్రంలో మునిగితేలింది. వరుసగా మూడురోజులు సెలవులు కావటంతో కొండపై భక్తుల రాకతో కిటకిటలాడింది సింహాద్రి పై సరైన పార్కింగ్ లేక కార్లు, టెంపోలు, టాటా ఏసిలు, ద్విచక్ర వాహనాలు భక్తులు నడిచేందుకు మార్గాలు లేకుండా ఎవరికి నచ్చినట్లు ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేసి దైవ దర్శనానికి వెళ్లారు. ఎండ వేడిమికి క్యూలైన్లు లలో, దర్శనం పూర్తి అయ్యాక వచ్చే భక్తుల కాళ్లు కాలిపోతున్నా అధికారులకు కనీసం కార్పెట్ లేదా, కూలింగ్ పెయింట్ వేయించాలనే ఆలోచన లేకపోవటం బాధాకరమని భక్తులు వాపోయారు. అదేవిధంగా దర్శనం పూర్తయ్యాక తిరిగి వాహనాల్లో వెళ్లే అవకాశం లేక పలు అవస్థలు పడ్డారు. దేవస్థానం అధికారులు, సిబ్బంది ఎంతసేపు ఈ.ఓ ను ప్రసన్నం చేసుకోవడానికే సమయం చాలటం లేదు. ఇక భక్తులు బాధలు ఎవరు చూస్తారు. ఇదే అదునుగా కొబ్బరికాయలు, లగేజీ బద్రపరిచే గుత్తేదారులు భక్తుల జేబులకు చిల్లులు పడేలా చేస్తున్నారు. అయినా కొండలపైన ఉన్న (మే ఐ హెల్ప్ యు) మీ సహాయం కొరకు ఉన్న కార్యాలయంలో ఫిర్యాదుల పుస్తకంలో ఫిర్యాదులు కోకోల్లలు. అసలు ఏ అధికారైనా ఏనాడైనా భక్తుల సౌకర్యార్థం కోసం ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పుస్తకం పరిశీలించరా? ప్రముఖులు, సెలబ్రిటీలు, ఉన్నతాధికారుల దర్శనాలు, ప్రసన్నాలతోనే సమయం కాస్త అయిపోతుంది. ఇక భక్తుల బాధలు ఎవరు పట్టించుకుంటారు. ఉత్సవాల సమయంలో భక్తులకు అన్ని, ఇన్ని సౌకర్యాలు చేస్తున్నా మని టివిల్లో, పత్రికల్లో ఊక దంపుడు ప్రచారం చేస్తున్నారని భక్తులు, స్థానికులు అంటున్నారు.

58వ వార్డులో 'మా నమ్మకం నువ్వే జగనన్న'

విశాలాంధ్ర-మల్కాపురం: మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా శనివారం 58వ వార్డులో విశాఖ పశ్చిమ ఇన్‌ఛార్జి, ఏపీ ఎంఎస్ఎం ఈడిసి చైర్మన్ ఆడారి ఆనంద కుమార్ గ్రామాల్లోని ప్రతి గడపకు వెళ్లి ప్రజలతో మమేకమై వారి సమస్యలు అడిగితెలుసుకున్నారు.జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయం అడిగి తెలుసు కున్నారు. కార్యక్రమంలో 58 వార్డ్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యులు, టౌన్ ప్లానింగ్ చైర్మన్ గులిగిందాల లావణ్య ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు గులిగిందాల కృష్ణ, కార్పొరేటర్ కొనటాల సుధా, డైరెక్టర్ మాధవి, ఆల్ఫా కృష్ణ, నమ్మి శ్రీను, సచివాలయం కన్వీనర్లు వేణుగోపాల్ రెడ్డి, ఓడూరి లక్ష్మి, ఎదురు రాజు, అప్పలరెడ్డి, పిలక ప్రసాద్, రామారావు గోవింద్, రాంబాబు, కనకమహాలక్ష్మి, సంతోష్, కన్నబాబు, సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గున్నారు.

సమాజంలో శాంతిని నెలకొల్పడానికే

క్రైస్తవుల రన్ ఫర్ జీసస్ ర్యాలీ

విశాలాంధ్ర-పాడేరు: నేటి సమాజంలో శాంతిని, క్రైస్తవుల ఐక్యతను నెలకొల్ప డానికే రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆరాధన టీవీ ఛానల్ పిలుపుతో ప్రతి ఏటా ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముందు రోజున శనివారం ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో జరుగుతోందని తెలిపారు. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలో శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమం జరిగింది. ర్యాలీని స్థానిక ఎస్ ఐ రంజిత్ జెండా ఊపి ప్రారంభించారు. ఆర్ టిసి కాంప్లెక్స్ నుంచి ప్రారంభమైన రన్ ఫర్ జీసస్ ర్యాలీ సినిమా హాల్ సెంటర్, పాత బస్ స్టాండ్ అంబేద్కర్ సెంటర్, మెయిన్ బజార్ మీదుగా కోర్టు దగ్గరలోని అగాపే చర్చి వరకు కొనసాగింది. ఎ ని ఆయా ముఖ్య కూడళ్లలో ఆగి ఏసుక్రీస్తు మరణము, పునరుత్థానమును గూర్చి ప్రసంగిస్తూ పాటలు పాడుతూ ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో బిషప్ డా.దైవకృప చిక్కాల, అల్లూరి జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ ఫౌండర్ లక్మన్ రావు, అధ్యక్షులు పాస్టర్ ఫ్రెడ్రిక్, ప్రధాన కార్యదర్శి డేవిడ్, పోస్టర్స్ తిమోతి, వైవై రత్నం, లూకా, బుచ్చయ్య, సుధాకర్, పాల్ రాజ్, జాషువా, సాల్మన్, ఇశ్రాయేలు, పాల్ డేవిడ్, డేనియల్, రక్షణరాజు, యుసివైఎ ఫౌండర్ చీఫ్ జాన్, అధ్యక్ష కార్యదర్శులు సైమాన్, స్టీవెన్ శ్రీనివాస్, రవికుమార్, సత్యరావు, ఆయా చర్చిల క్రైస్తవులు, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్స్ హిందీ ప్రేమిమండలి ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు

విశాలాంధ్ర-భీమిలి: భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా. బి. ఆర్. అంబెద్కర్ 133వ జయంతి ఏప్రిల్ 14న జరగనున్న నేపథ్యంలో ఆ మహానుభావుని జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు, భారత రాజ్యాంగం రచనలో అంబెద్కర్ పోషించిన పాత్రపై వక్తృత్వ పోటీలు తెలుగు మరియు హిందీ భాషలో నిర్వహించునని ఆదర్శ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు, వ్యవస్థాపక అధ్యక్షులు కె.ఎస్.ఆర్. కృష్ణారావులు ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ పోటీలు ఏప్రిల్ 10వ రారీఖున ఉదయం 10 గం. లకు మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయంలో నిర్వహించబడునని, ఏప్రిల్ 14వ తారీకున అంబెద్కర్ జన్మదినం సందర్భంగా ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయబడునని తెలియజేసారు. ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ఆదర్శ హిందీ ప్రేమిమండలి వ్యవస్థాపక అధ్యక్షులు కె.ఎస్.ఆర్. కృష్ణారావు మాస్టర్ ను సంప్రదించాలని తెలియజేసారు.

వైద్యానికి ఎంత ఖర్చైనా భరిస్తాం!

వికలాంగ బాలుని కుటుంబానికి మంత్రి అమర్నాథ్ భరోసా

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: వైద్యానికి ఎంత ఖర్చైనా భరిస్తాం, అవసరమైతే ముఖ్యమంత్రిని కూడా కల్పిస్తానని వికలాంగు బాలుని కుటుంబానికి మంత్రి అమర్నాథ్ భరోసా ఇచ్చారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన తుమ్మపాలలో పర్యటించారు. ఈ సమయంలో ఒక టిఫిన్ కొట్టు వద్ద ఆయన ఆగి, దాని నిర్వాహకులను పలకరించారు. పలు సంవత్సరాలుగా తమ గోడు వినే అధికారిగాని, ప్రతినిధిగాని వస్తే తమ సమస్యను చెప్పుకుందామని వేయికళ్లతో ఎదురు చూస్తున్న ఆ కుటుంబానికి మంత్రి అమర్నాథ్ రాక ఒకి%శీ%త ఊరట కలిగించింది. ఈ కుటుంబంలోని ఎనిమిదేళ్ల బాలుడు చేతన్ ప్రణవ్ గత రెండు సంవత్సరాల నుంచి కాళ్లు చేతులు చచ్చుబడిపోయాయి...కూర్చున్న చోట నుంచి లేవలేడు.. వైద్యం చేయించడానికి విశాఖ, హైదరాబాదులో డాక్టర్ల దగ్గరికి తీసుకెళ్తే వివిధ పరీక్షల నిర్వహించి ఈ వ్యాధికి చికిత్స లేదని డాక్టర్లు చేతులెత్తేశారు. శరీరంలోని మల్టిపుల్ జీన్స్ దెబ్బతిన్నాయని డాక్టర్లు చెప్పడంతో చేతన్ తల్లిదండ్రులు దిగాలు పడిపోయారు. అప్పటినుంచి చేతన్ తల్లిదండ్రులు మానసికంగా కుమిలిపోతున్నారు. ఇదే సమయంలో మంత్రి అమర్నాథ్ శనివారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. చేతన్ సమస్యను అతని తండ్రి రాము మంత్రి అమర్నాథ్ కు వివరించారు. కొద్ది నెలల కిందట చేతన్ ని ఢిల్లీలోని ఎయిమ్స్ లో చూపించగా, చేతన్ కు ఆర్ జీన్స్ దెబ్బతిన్నాయని, ఒక్కో జీన్ నయం చేయడానికి 25 లక్షల రూపాయలు ఖర్చవుతుందని డాక్టర్లు చెప్పారని రాము మంత్రి అమర్నాథ్ కు వివరించారు. బాలుని పరిస్థితిని చూసి మంత్రి అమర్నాథ్ తీవ్రంగా చలించిపోయారు. వెంటనే సంబంధిత డాక్టర్ను సంప్రదించి ముందుగా ఒక జీన్ నయం చేయడానికి ఎంత ఖర్చు అవుతుందో వివరాలు తీసుకు రమ్మని కోరారు. దీనికి అయ్యే ఖర్చు ప్రభుత్వం భరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తదుపరి వైద్యానికి కూడా ఆర్థిక సహాయం అందేలా చేస్తానని, అవసరమైతే ముఖ్యమంత్రి దగ్గరికి తీసుకువెళ్లి చేతన్ వ్యాధి నయం చేయించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని అమర్నాథ్ హామీ ఇవ్వడంతో ఆ కుటుంబ సభ్యులలో చేతన్ భవిష్యత్తుపై కొత్త ఆశలు చిగురించాయి.

మా నమ్మకం నువ్వే జగన్

ప్రభుత్వ పథకాలపై ప్రజల నుంచి హర్షం

విశాలాంధ్ర-దుంబ్రిగూడ: వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతుందని వైసీపీ మండల సీనియర్ నాయకులు బాకా. సింహాచలం చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అరకు శాసనసభ్యులు చెట్టి. పాల్గుణలి ఆదేశాలమేరకు దుంబ్రిగుడ మండలం కితలాంగి పంచాయతీ పూలుగూడ, ఇసుకలు గ్రామంలోని శనివారం మండల కన్వీనర్ గణపతి ఆధ్వర్యంలో జగనన్న మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే మా జగన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. లబ్ధిదారులను కలుస్తూ జగన్ గారి పాలనపై అభిప్రాయాన్ని తెలుసుకునే ప్రయత్నం చేశారు. వారి అనుమతితో గృహాలపై స్టిక్కర్లు అంటించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల పొందుతున్న ప్రతి లబ్ధిదారుల నుంచి అభిప్రాయం అడిగి తెలుసుకున్నారు. జగన్మోహన్ రెడ్డి గారిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకొనే బాధ్యతను తామంతా తీసుకుంటామని వారు చెప్పడం ఆనందంగా ఉందని సింహాచలం తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుబ్బారావు వైసిపి మండల అధ్యక్షులు గోపాల్ శెట్టి ఆ పంచాయతీ ఎంపీటీసీ దేవి గుంటసీమ సర్పంచ్ నాగేశ్వరరావు పంచాయతీ గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

తెరిషాస్కూల్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్-డే వేడుకలు

విశాలాంధ్ర - కొవ్వూది: విద్యార్థులను బాల్యం నుండే ఉన్నతమైన ఆలోచనలతో తీర్చిదిద్దాలని, పిల్లల విద్యాబుద్ధుల పట్ల ఉపాధ్యాయులతోపాటు తొలి గురువులైన తల్లిదండ్రులు కూడా శ్రద్ధతీసుకోవాలని ఏయూ రిజిస్టర్ వి.కృష్ణ మోహన్ అన్నారు. శనివారం శిల్పారామం (జాతర)లో పీ.ఎం.పాలెం ఆఖరి బస్ స్టాప్ లో గల తెరిషాస్కూల్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్-డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏయూ రిజిస్టర్ వి కృష్ణమోహన్, ప్రొఫెసర్ వి.వసుంధర మాట్లాడు తూ..విశ్వవిద్యాలయాల్లో నిర్వహించే గ్రాడ్యుయేషన్-డే కార్యక్రమాలను పాఠశాలలలో కూడా నిర్వహించడం విద్యార్థిని,విద్యార్థులు వారి తల్లిదండ్రుల పాలిటవరం అన్నారు.విద్యతో పాటు మానసిక ఉల్లాసానికి ఆట, పాటలు ముఖ్యమనికార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయని అన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి పి.ఎస్.మణి పర్యవేక్షణలో తెరిషా స్కూల్ క్రమశిక్షణతో విద్యార్థుల ఉన్నత చదువులకు, భవిష్యత్తుకు బంగారుబాటలు వేస్తుందని కొనియాడారు. విశిష్ట అతిథి ఏ.పీ.పీ.యు.ఎస్. ఎ స్టేట్ సెక్రటరీ ఎం.వి.రావు, విద్యాసంస్థల అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ ఠాగూర్ మాట్లాడుతూ తెరిషాస్కూల్ నేటితరానికి తగ్గట్టుగా ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తోందని ప్రశంసించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పి.ఎస్.మణి మాట్లాడుతూ.. ఉన్నత విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే తమ లక్ష్యమని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కావలసిన వసతులన్నీ తమ పాఠశాలలో ఏర్పాటు చేసామన్నారు.ఈ గ్రాడ్యుయేషన్-డే లో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూరల్ అగ్రికల్చరల్ వర్క్ ఎక్స్పీరియన్స్ ప్రోగ్రాంలో

జనగా జేఎస్ఎల్ శ్రావ్య

విశాలాంధ్ర-ఆనందపురం: ఆనందపురం మండలంలో ఆనంద పురం గ్రామపంచాయతీలో పరిధిలో రూరల్ అగ్రికల్చరల్ వర్క్ ఎక్స్పీరియన్స్ ప్రోగ్రాం చందక వెంకటరమణ(శివ) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సెంచూరీన్ యూని వర్సిటీ కి చెందిన విద్యార్థిని జెఎస్ఎల్.శ్రావ్య రైతులు పండించే పంటలకు కలిగే నష్టాలను ఎలా అరికట్టాలి అనే అంశంపై పంచగవ్య అనే మందులను ఎలా తయారు చేసుకోవాలి అన్న దానిపై అవగాహన కల్పిం చడం జరిగింది. కార్యక్రమంలో చందక వెంకట్ రమణ జిల్లా పరిషత్ హై స్కూల్ కమిటీ చైర్మన్ చందక అప్పలనాయుడు బంటుబిల్లి రాజేష్ పాల్గొన్నారు.

బయ్యవరం సచివాలయ పరిధిలో మా నమ్మకం నువ్వే జగనన్న

విశాలాంధ్ర-యలమంచిలి రూరల్: మండలంలోపేట బయ్యవరం గ్రామ సచివాలయ పరిధిలో పంచాయతీరాజ్ వింగ్ జోనల్ ఇంఛార్జ్ బోదెపు గోవింద్(ఎంపీపీ) శనివారంనాడు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆ గ్రామంలో ప్రతీ ఇంటికి వెళ్తూ ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలులాంటి పార్టీ నిర్ణయించిన 5 ప్రశ్నలను ప్రతీ ఒక్కరిని అడుగుతూ గత ప్రభుత్వ పాలనకు, వైసీపీ అధికారంలోకి వచ్చిన సంక్షేమ పాలనకు తేడా ప్రజలకు వివరిస్తూ,రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సిపి కి మద్దతు ఇచ్చి సీఎం జగన్ మోహన్ రెడ్డి ని మరలా సీఎం చేసే విధంగా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ వైసిపి నాయకులు గొన్నాబత్తుల శివ,గంధం శివ,గృహ సారథులు, కన్వీనర్ లు,వాలంటీర్లు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గడప గడపకూ మా నమ్మకం నువ్వే జగన్

ప్రజల నుంచి అనూహ్య స్పందన

శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర-పాడేరు: గడపగడపకూ మా నమ్మకం నువ్వే జగన్ నినాదాన్ని స్థానిక శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి చురుగ్గా ముందుకు తీసుకెళ్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందిన ప్రతి వ్యక్తిని స్వయంగా కలుస్తూ వారి అభిప్రాయాలను స్వీకరిస్తున్నారు. పాడేరు మండలం వంజపర్తి, మెట్టూరు, గుంజుగెడ్డ, బందలు వంట్లమామిడి, 12వ మైలు, ఇటుకల గొంది, చింతాడ, మలకపాలెం, పూల బంద, కుమ్మరి తోం గ్రామాలలో జగనన్న మా భవిష్యత్తు... మా నమ్మకం నువ్వే జగన్ , గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా 280 గడపలను సందర్శించారు. వారి అనుమతితో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను వారి గృహాలకు అతికించారు. ప్రతిచోటా జగన్మోహన్ రెడ్డి పాలనపై అనూహ్య స్పందన లభిస్తుంది. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రభుత్వ పాలన గురించి ప్రజల గురించి ప్రజలతో ఆరా తీస్తున్నప్పుడు మళ్ళీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ని చేసుకోవాలనే దృఢ అభిప్రాయాన్నే అంత వ్యక్తం చేస్తూ ఉండడం చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు తాము వైఎస్ఆర్సిపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పొందుతున్న ప్రతి లబ్ధిదారులు కలిసినందుకు అదృష్టం లభించిందని చెప్పారు. ఈ నినాదం ప్రతి లబ్ధి దారుడికీ వినిపిస్తున్నామని వారి అభిప్రాయాన్ని ప్రభుత్వానికి చేరవేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, స్థానిక సర్పంచ్ పాంగి రాంబాబు, వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ మినుముల నరస్వతి, ఏఎంసీ చైర్మన్ కూతంగి సూరిబాబు, మండల అధ్యక్షులు సీదరి రాంబాబు, లిసర్పంచ్ లులి గెమ్మిలి అప్పలకొండ బాబు, కిల్లు పరమేశ్వరి గబ్బాడ చిట్టిబాబు, లిఎంపీటీసీలులి చిప్పాడ మీనా, గుంటూరు నరసింహమూర్తి, సీనియర్ నాయకులు సీదరి మంగ్లన్న దొర, వేమల గోపి, మినుముల కన్నాపాత్రుడు, మోద బాబురావు, పాంగి ఈశ్వరరావు దాసురు గంగరాజు, పామర్తి కొండమ్మ , కృష్ణ, పాంగి నవీన్ ,పాంగి చిట్టిబాబు మోదపల్లి సర్పంచ్ కొర్రా మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

379 మందికి ఉచిత వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం: పట్టణానికి చెందిన వీఎస్ఎమ్ ఫౌండేషన్ చైర్మన్ వజ్రపు వెంకటేష్ తండ్రి నరసింహమూర్తి ఏడవ వర్ధంతి సందర్భంగా మెగా వైద్య శిబిరాన్ని దాసన్నపేట వద్ద శనివారం నిర్వహించారు . ఈ వైద్య శిబిరంలో డాక్టర్ స్వరూప్ డాక్టర్ బి.ఎల్.ఎన్ ప్రనీత్, డాక్టర్.ఎన్.బి రమణ, డాక్టర్ శ్రావ్య లు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి 379 మంది సందర్శించి వివిధ ఆరోగ్య సమస్యలకు సంబంధించి వైద్య పరీక్షలు జరిపించుకోగా వారికి లక్ష రూపాయల విలువైన ఔషధాలను ఉచితంగా అందజేశారు.

రంపచోడవరం కేంద్రంగా నూతన జిల్లాను ఏర్పాటు చేయాలి



విశాలాంధ్ర-రాజవొమ్మంగి: రాష్ట్రంలో ఉన్న అన్ని పార్లమెంటు నియోజక అరకు పార్లమెంటు నియోజక వర్గం భూ విస్తరణలో ఎక్కువగా ఉన్నందువల్ల రంపచోడవరం డివిజన్ కేంద్రంగా మరో నూతన జిల్లాను ఏర్పాటుచేయాలని జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం అధ్యక్షుడు పడాల వీరభద్రరావు కోరారు. పలు ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, సేకరించిన సమాచారం మేరకు విషయాన్ని పరిగణలోకి తీసుకుని ,మరో నూతన జిల్లా ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసిందని, అది శుభ పరిణామమని, నూతన జిల్లా ఏర్పాటు చేసినట్లయితే పోలవరంలోని గ్రామాలను, రాష్ట్ర విభజనలో కలిసొచ్చిన మండలాలను కలుపుకొని రంపచోడవరం కేంద్రంగా నూతన జిల్లాను ఏర్పాటుచేయాలని పడాల వీరభద్రరావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో కనీస పరిజ్ఞానం లేని ఎమ్మెల్యేలు : ఆదివాసీ జెఏసి

విశాలాంధ్ర-జీకేవీధి : కనీస పరిజ్ఞానం లేని ఎమ్మెల్యేలను ఎన్నుకోవడం ఆదివాసీ ప్రజలు చేస్తున్న తప్పిదమని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయవాల్మీకులను గిరిజన జాబితాలో కలుపాలని అసెంబ్లీలో ముఖ్యమంత్రులు అప్పుడు చంద్రబాబు, ఇప్పుడు జగన్ తీర్మాణం చేస్తుంటే వ్యతిరేకించకుండా తమ నియోజకవర్గాల్లో వారు మాట్లాడుతున్న తీరు, వ్యవహారం చూస్తుంటే వీరికి కనీస పరిజ్ఞానం లేకుండానే చట్టసభలకు పంపించమనే భావన కలుగుతుందన్నారు. వీరు టిక్కెట్లు ఆశించేటప్పుడే అధినేతల మాటకు జవదాటమని మాట ఇచ్చారని, అందుకే ఇలాంటి నిర్ణయాలు తీసుకొనేముందు ఎమ్మెల్యేలను అసలు పట్టించుకోవడం లేదన్నారు. 2017 డిసెంబర్ 2వ తేదీన అసెంబ్లీలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు బోయ వాల్మీకులను గిరిజన జాబితాలో కలపాలని తీర్మాణం చేసేటప్పుడు సభలో ఉన్న అప్పటి ఆదివాసీ ఎమ్మెల్యేలు గిడ్డి ఈశ్వరి, కిడారి సర్వేశ్వరరావు, మొడియం శ్రీనివాసరావు వ్యతిరేకించకుండా తీర్మాణాన్ని ఆమోదించారని, 2023 మార్చి24 తేదీన అసెంబ్లీలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రూఎడ్డి బోయవాల్మీకులను,బెంతి ఒరియాలను గిరిజన జాబితాలో కలపాలని తీర్మాణం చేస్తుంటే ఉపముఖ్యమంత్రి రాజన్న దొరతోపాటు ఆరుగురు ఎమ్మెల్యేలు వ్యతిరేఖించకుండా సభలో అమోదించారని, ఆదివాసీ జెఏసీ ఆధ్వర్యంలో ఆందోళనలు, బంద్ చేస్తుంటే ఆ కార్యక్రమాలలో అప్పటి ఎమ్మెల్యేలు ప్రస్తుత మాజీలు పాల్గని బోయలను గిరిజన జాబితాలో కలపడాన్ని వ్యతిరేకిస్తున్నారని, మరో వైపు టీడీపీ యువ నాయకుడు నారా లోకేష్ తన పాదయాత్రలో బోయ వాల్మీకులకు పుట్టినిల్లు తెదేపా అంటున్నారు, ఇదేమి విచిత్రం మరో వైపు ఇదేం ఖర్మ రాష్ట్రానికి అంటూ చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేయాలని ఆదివాసి గ్రామాలలో టీడీపీ నాయకులు తిరుగుతున్నారని, అసెంబ్లీ నుండి తమ నియోజక వర్గాలకు చేరుకున్న ఎమ్మెల్యేలు, ఆదివాసీ ప్రాంతంలో నెలకొన్న ఆందోళనలను ప్రక్కదోవ పట్టించడానికి ఆసరా పథకం కార్యక్రమం ద్వారా జగన్ చాలా మేలు చేస్తున్నారని చెక్కులు ఇచ్చారున్నారు. ప్రస్తుతం జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమం పెట్టి ఆదివాసీ ప్రాంతలలో నెలకొన్న ఆందోళలను పక్కదోవ పట్టించడానికి ప్రయత్నిస్తూ, మరో వైపు బోయవాల్మీకులను గిరిజన జాబితా జాబితాలో కలపాలనే తీర్మాణం బాధ అనిపించిందని పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మీ అనడం హాస్యస్పదం.అంతా బాధ ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి నిరసన తెలుపొచ్చు కదా! ఆదివాసీలిచ్చిన పదవి ఆదివాసీల కోసం త్యాగం చేయలేరా అని, బోయవాల్మీకులను గిరిజన జాబితాలో కలిపినా గిరిజనులకు నియం అన్యాయం చేయదని అరకు ఎమ్మెల్యే పాల్గుణ,నాలుగు జిల్లాల బోయ వాల్మీలకు మాత్రమే గిరిజన జాబితాలో కలపుతున్నారని మంత్రి రాజన్నదొర పనికిమాలిన ప్రకటనలు చేస్తున్నారన్నారు. గతంలో లంబాడాలను కలపడం వల్ల రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి ఉద్యోగాలు వారే పొందుతున్నారని, కుంభ రవిబాబు గుంటూరు ప్రాంతం నుండి వచ్చి ఆదివాసీల ఓట్లతో ఎమ్మెల్యే అయ్యాడు,ఎస్టీ కమీషన్ చైర్మన్, ఇప్పుడు ఎమ్మెల్సీ పదవి కూడా లాగేసుకున్నాడని, బోయలు గిరిజనులైతే భవిషత్తులో ఎమ్మెల్యే పదవులన్ని బోయలే పొందుతారని,జగనన్నే మా భవిష్యత్తు అంటున్న పనికిమాలిన ప్రస్తుత నాయకులతో పాటు అమాయక ఆదివాసీలకు భవిష్యత్తు లేకుండా పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెఏసి నాయకుడు, సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు, జెఏసి జిల్లా ప్రతినిధి కొర్ర నీలకంఠం పాల్గొన్నారు.

గూడూరు లో 'మా నమ్మకం నువ్వే జగనన్న...

విశాలాంధ్ర-చింతూరు: మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా శనివారం చింతూరు మండలం గూడూరు సచివాలయ పరిధి లోని గూడూరు గ్రామంలో ఇంటింటికి తిరిగి వారి అభిప్రాయాలను తెలుసుకోవడం, ప్రభుత్వంచేసే సంక్షేమ కార్యక్రమాలను వివరించడం, ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వ పనితీరుపై వారి అభిప్రాయాలను తెలుసు కోవడం జరిగింది. కార్యక్రమంలో ఎంపీపీ సవలం అమల, వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ వై.రామలింగారెడ్డి, సచివాలయ కన్వీనర్ కోట్ల కృష్ణ, గూడూరు గ్రామ పంచాయితీ సర్పంచ్ మడివి బొజ్జి, కల్లేరు ఎంపీటీసీ సున్నం గౌరమ్మ, గూడూరు సచివాలయ కన్వీనర్ మడివి జోగారావు, వైసీపీ యువజన నాయకులు తెల్లం భీమయ్య, వైసీపీ సీనియర్ నాయకులు సోడే రామయ్య, గృహ సారథులు సున్నం సోమమ్మ తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికలకు సమాయత్తం కండి

టీడీపీ అరకు పార్లమెంటు కార్య నిర్వాహక కార్యదర్శి జ్ఞానేశ్వరి

విశాలాంధ్ర-చింతపల్లి : 2024 సార్వత్రిక ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి అన్నారు. శనివారం ఆ పార్టీ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు కిల్లో పూర్ణచంద్రరావు, ఆంద్రాబు లక్ష్మణ్ లతో కలసి ఆమె మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికలలో టీడీపీను అధికారంలోకి తీసుకువచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసుకోవడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయా లన్నారు. పట్టభద్రుల, ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎన్నికలలో వచ్చిన విజ యాలతో మరింత ఉత్సాహంగా పనిచేయవలసిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులంతా ఐకమత్యంతో ఆలోచన చేయాలని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు పూర్ణ చంద్రరావు, లక్ష్మణ్ లతోపాటు మహిళా నాయకురాలు ఈశ్వరమ్మ, సత్యవతి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

జీ20 అభివృద్ధి పనుల పేరిట పన్నుల సొమ్మును దోచుకున్న కమిషనర్

-రాజాబాబును సాగనంపడంతో విశాఖ ప్రజల్లో ఆనందం

- జనసేన కార్పొరేటర్ పీతలమూర్తి యాదవ్

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న కోట్ల రూపాయలను జీ-20, ఇన్వెస్టర్స్ సమ్మిట్ నెపంతో జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు దోచుకున్నారని, అవినీతి కమిషనర్ ను ఇక్కడ నుండి సాగనంపడం విశాఖ ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతుందని జనసేన కార్పొరేటర్ పీతలమూర్తి యాదవ్ అన్నారు. ఈ మేరకు శనివారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీ -20 సదస్సు పేరుతో రూ.157 కోట్లను, సుందరీకరణ పేరుతో రూ.100 కోట్ల జీవీఎంసీ నిధులు దుర్వినియోగమవుతున్నాయని గత నెల రోజులుగా జనసేన పార్టీ అంశాలు వారిగా బయటపెట్టిందన్నారు. వార్డుల్లో ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టకుండా, ఎయిర్‌పోర్ట్ నుండి తెలుగుతల్లి విగ్రహం, అక్కడ నుండి రాడిసన్ హోటల్ వరకు రోడ్లకు పెయింటింగ్లు వేసి విశాఖ ప్రజల డబ్బులను కమిషనర్ లూటీ చేశారని ఆరోపించారు. కోటి రూపాయలు కూడా ఖర్చు కాని సీతకొండకు బ్యూటిఫికేషన్ పేరుతో లక్షలు దోచేశారని, రాక్ పెయింటింగ్స్ పేరుతో 47 లక్షలు టెండర్ పిలిచి, బ్యాచలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ చేసిన వ్యక్తిని తీసుకువచ్చి కొండలపై బొమ్మలేసి, లక్షల రూపాయలు కొట్టేశారని ఆరోపించారు. వేసిన టెండర్లను క్యాన్సిల్ చేసి, కాంట్రాక్టర్లతో కమీషనర్ మిలాకత్ అయ్యారన్నారు. పెయింటింగ్ రెండు లక్షలయితే, రూ.45 లక్షలు దోచేశారని తెలిపారు. సుందరీకరణకు లైట్లు కొన్నారని, అవి ఎక్కడ విశాఖ నగరంలో కనిపించడం లేదన్నారు. వీటిపై అవినీతి కమిషనర్, మేయర్, షాడో మేయర్లు ఆహో ఒహో అనడం విడ్డూరంగా ఉందన్నారు. నెలరోజుల క్రితం ఢిల్లీ నుంచి వచ్చిన ఈవెంట్ మేనేజర్ ని హోటల్లో పెట్టి, గాలిపటాలు ఎగరేస్తామని రెండు కోట్ల 95 లక్షలు కొట్టేశారని, రూ.30 లక్షలు కూడా విలువ కాని ఈవెంట్ కి రెండు కోట్ల 95 లక్షలు ఎలా ఖర్చు పెట్టారని కమిషనర్ ని ప్రశ్నించారు. 157 కోట్ల రూపాయలను జీ20 పేరుతో కమిషనర్ దోచేశారని, క్రైస్తవుల స్థలాలకు అడ్డుగోలుగా 63 కోట్ల టిడిఆర్ డబ్బులు తీసుకొని ఇచ్చేసారని ఆరోపించారు. హయగ్రీవ ప్లాన్ అప్రూవల్ లేకపోయిన పనులు జరుగుతున్నాయని, ఎందుకు పనులు ఆపించడం లేదని ప్రశ్నించారు. మొత్తం ఈ దోపిడీపై విజిలెన్స్, ఏసిబి అధికారులతోనే కాకుండా ప్రత్యేక విచారణ కమిటీ వేయించాలని డిమాండ్ చేశారు. ఎన్నికైన కార్పొరేటర్ల సలహాలు సూచనలు తీసుకోలేదని, పనులపై కాంట్రాక్టర్ల నుండి 5 శాతం కమిషన్ రాజాబాబు కొట్టేసారన్నారు. ప్రతి ఏటా పన్నులు పెంచుతూ ముక్కుపిండి ప్రజల దగ్గర వసూలు చేసిన డబ్బులను వీరంతా దోచుకున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్, జీ 20 సదస్సుకు పైసా ఇవ్వలేదని జీవీఎంసీ నిధులనే దారి మళ్లించారని ఆరోపించారు. ఈ అవినీతి బాగోతాన్ని బయటపెట్టి ప్రజల సంపదన కాపాడుతామని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో జనసేన రీజనల్ కోఆర్డినేటర్ నాగలక్ష్మి, రూప, బంటు రవి పాల్గొన్నారు.

ఘనంగా గోవింద్ మాస్టర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-చింతపల్లి: తెదేపా నాయకుడు, బీ సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలుపర్తి గోవింద్ మాస్టర్ జన్మదిన వేడుకలు చింతపల్లిలోనూ, అదేవిధంగా ఏజెన్సీ అన్నవరం గ్రామాలలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం ఘనంగా నిర్వహించారు. చింతపల్లి లో స్థానిక గ్రామకమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ నాయకుడు గోసరెడ్డి సోమేశ్వర రావు ఏర్పాటు చేసిన కేక్ ను మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు పార్టీ శ్రేణులతో కలిసి కట్ చేశారు. అదే విధంగా అన్నవరం గ్రామంలో క్లస్టర్ ఇంచార్జ్ భీమన్న ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో ఆ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ఈ సందర్భంగా చింతపల్లిలో పూర్ణ చంద్రబాబు, అన్నవరంలో బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు గంగరాజు లు మాట్లాడుతూ తెదేపాలో చురుకైన నేతగా కార్యకర్తలందరిని కలుపుకుపోయే వ్యక్తి గోవింద్ మాస్టర్ అన్నారు. అటువంటి మంచి మనసున్న గోవింద్ మాస్టర్ జన్మదిన వేడుకలు చింతపల్లిలో నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ రెండు కార్యక్రమాలలో ఆ పార్టీ నాయకులు దొరబాబు, ముక్కలి కళ్యాణి, షేక్ ఖాసిం వల్లి, పాంగి రాము, సరమండ శ్రీధర్, వెంకట్, యూనిట్ ఇన్చార్జి రమణ, తమ్ముంగుల ఎంపీటీసీ సభ్యుడు అప్పారావు, కేసు బాబు, వి సోమయ్య, రాము, మల్లేశ్వరరావు, కృష్ణారావు, రవి , రాజు, మోహన్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

2024 ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయం

నడుపూరు ముత్యాలు జోస్యం

విశాలాంధ్ర-చీడికాడ: వచ్చే 2024లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమని టిడిపి నియోజకవర్గ ప్రతిభావంతుల కన్వీనర్ నడుపూరు ముత్యాలు జోస్యంచెప్పారు. ఈ సందర్భంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి పాలనపట్ల ప్రజలు విసిగిచెంది ఉన్నారన్నారు లోకేష్ యువగలం పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు విశ్వబ్రాహ్మణులకు 50 సంవత్సరాలకు పెంక్షన్ అందించాలని ఆయన ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

గాయాలతోనే పరీక్ష రాసిన పది విద్యార్థులు

విశాలాంధ్ర-మాకవరపాలెం : ప్రమాదంలో గాయపడిన ఇద్దరు పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాశారు. మండలంలో జి.కోడూరు గ్రామానికి చెందిన బడ్డటి అయ్యప్ప, మళ్ల గణేష్ ఇద్దరూ శనివారం మాకవరపాలెంలో జరుగుతున్న పది పరీక్షలు రాసేందుకు బైక్‌పై వస్తున్నారు. అయితే మార్గమధ్యలో జరిగిన ప్రమాదంలో అయ్యప్ప తీవ్రంగా గాయపడగా, గణేష్ స్వల్పంగా గాయపడ్డాడు. దీంతో ప్రథమ చికిత్స అనంతరం వీరిద్దరు పరీక్షలు రాశారు.

గ్రామాల్లో ప్రశ్నించేతత్వం ఉంటే ఆ గ్రామాలు అభివృద్ధి

విశాలాంధ్ర-జికెవీధి: గ్రామాల్లో ప్రశ్నించేతత్వం ఉంటే ఆ గ్రామాలు అభివృద్ధి చెందే అవకాశాలు ఉంటాయని జనసేన అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ డాక్టర్ గంగులయ్య అన్నారు. జికెవీధి మండ లం జెర్రెల పంచాయతీ పరిధిలోని జెర్రెల కొత్తూరు గ్రామంలో శనివారం 100 మంది కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి జనసేన కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో గంగులయ్య మాట్లాడుతూ గ్రామస్థుల్లో ప్రశ్నించే తత్వం ఉంటే ఆ గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. స్వాతంత్రం వచ్చి 74 సంవత్సరాలు అయినా నేటికి అనేక గ్రామాలు వెనుకబడి ఉన్నాయన్నారు. కనీస మౌలిక సదుపాయాలు లేవని, రహదారులు, సాగునీటి సదుపాయాలు లేవన్నారు. బోయ వాల్మికిలను ఎస్టీలో చేర్చడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. దీని ద్వారా గిరిజనులను సీఎం జగన్ ద్రోహం చేసిన వారవుతారని, ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామస్థులు పలువురు మాట్లాడుతూ గ్రామంలో రోడ్డు ప్రధాన సమస్యలు, కాలువలు, బ్రిడ్జిలు మంజూరయ్యేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. రోడ్ల సౌకర్యాలు లేకపోవడం వల్ల ఎవరికైనా అనారోగ్యం చేస్తే ఎటువంటి వాహనాలు వచ్చే పరిస్థితి లేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండలం అధ్యక్షులు వంతల బజ్జిబాబు, జి.మాడుగుల మండలం మాసడి బీమ్మన్న, జికెవీధి మండల అధ్యక్షులు కొయ్యం బాలు, పాడేరు ఐటి ఇంచార్జి అశోక్, కె.రాజన్న, ఎ.కోటేశ్వరరావు, వి.ఈశ్వరరావు, కె.మధుకుమార్, బత్తుల సిద్దార్ద మార్క్, కొర్ర చిన్న, జర్త రాజారావు, చిన్నబ్బాయి, పండుదొర, నాగేశ్వరావు, పొత్తురు విష్ణుమూర్తి, బాలరాజు, నారాయణమ్మ, బాబురావు, ముర్ల సంతోష, పండయ్య, గణపతి, లోత బాలరాజు, కొర్ర చిన్న తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌సికి పరికరాలు అందజేత

విశాలాంధ్ర-మాకవరపాలెం : మాకవరపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు హెచ్‌పిసిఎల్ కంపెనీ వారు రోగులకు సేవలందించే వివిధ పరికరాలను అందజేశారు. ఈ మేరకు శనివారం కంపెనీ ప్రతినిధులు వైద్యాధికారి డాక్టర్ సీతారామలక్ష్మీకి వీటిని అందజేశారు. వీటిలో ఈసిజి, సెక్షన్ ఆపరేటర్ గర్భిణీలకు పరీక్షలు చేసే పరికరాలు ఆపరేషన్ థియేటర్‌లో వినియోగించే లైట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ రమేష్, ఎంపిహెచ్ఈఒ గంగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

పోలవరం ముంపు గురయ్యే గ్రామాలన్నిటికీ ఆర్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి

విశాలాంధ్ర-చింతూరు: పోలవరం ప్రాజెక్టు లో ముంపుకు గురయ్యే గ్రామాలన్నిటికి ఆర్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని ఆదివాసి జేఏసీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు చింతూరు లో చిన్నారెడ్డి అనే న్యాయవాది గృహంలో శుక్రవారం సమావేశం ఆదివాసి మహాసభ, ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానంగా పోలవరం ప్రాజెక్టులో ముంపునకు గురవుతున్న పాత తూర్పు ,పశ్చిమ గోదావరి జిల్లాలలో తెలంగాణ రాష్ట్రం నుండి కలిపినటువంటి గ్రామాలన్నిటికీ ఆర్అండ్ఆర్ నష్టపరిహారం ఇవ్వాలనీ తీర్మానం చేశారు.అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షెడ్యూల్ తెగలలో బొంతు ఒరియా, బోయ వాల్మీకి కులాలను కలుపుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసినటువంటి తీర్మానం జీవో 52ను వెంటనే వెనక్కి తీసుకోవాలని మరియు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం ప్రకారంగా ఏప్రిల్ 14న గ్రామసభలు జరుపుతారనీ, ఈ గ్రామసభలలో పోలవరం ముంపు గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని తీర్మానించాలన్నారు. అలాగే జీవో ఎంఎస్ :52ను రద్దు చేయాలని తీర్మానించాలన్నారు. జీవో ఎంఎస్ :3 పునరుద్ధించాలని తీర్మానించాలని చింతూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలియపరచడం జరిగింది. ఈ సమావేశానికి ఆదివాసి మహాసభ లీగల్ అడ్వైజర్ ఏ సూర్యనారాయణ, ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు సున్నం వెంకటరమణ జల్లి.నరేష్, మడివి రాజు, ఇళ్ళ చిన్నారెడ్డి, నవీన్ కుమార్, ధర్ముల లక్ష్మీనారాయణ, సొడి. మురళి, యస్. తమ్మయ్య, తీగల రవి, మీడియం కొండయ్య, పి. దుర్గారావు, కన్నారావు లు హాజరు అయ్యారు.

కాంగ్రెస్ యువ నేత షఫీకి కీలక బాధ్యతలు

విశాలాంధ్ర-పెందుర్తి: అనకాపల్లి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి షేక్ షఫీ ఉల్లాకు కాంగ్రెస్ అధిష్టానం కీలక బాధ్యతలు అప్పగించింది. ఉత్తరాంధ్ర జిల్లాల యువజన కాంగ్రెస్ సమన్వయకర్త బాధ్యతలను షఫీ తదితరులకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం పార్వతీపురం జిల్లాల బాధ్యతలను షఫీ ఇకపై పర్యవేక్షించనున్నారు. చిన్నవయసులోనే అటు కాంగ్రెసులోను, ఇటు సామాజికంగాను ఉన్నత పదవులను అధిరోహిస్తున్న షఫీకి పలువురు నాయుకులు శుభాకాంక్షలు తెలియచేసారు.

వరలక్ష్మినగర్ లో జగనన్నే మాభవిష్యత్..



విశాలాంధ్ర-పెందుర్తి : జీవీఎంసీ 95వ వార్డు 499 సచివాలయం పరిధి వరలక్ష్మినగర్ లో శనివారం జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు ముఖ్యఅతిధిగా పాల్గొని ఇంటింటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు గురించి ప్రజలకు వివరించారు, ప్రస్తుతం ఉన్న సంక్షేమ ఫలాలు నిరాటంకంగా అందాలంటే 2024 ఎన్నికలలో ప్రజలు వైసీపీని గెలిపించి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు, అనంతరం ప్రజా అభిప్రాయాన్ని సేకరించారు. కార్యక్రమంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట్ల నర్సింహామూర్తి, అప్పికొండ రాంబాబు,గంట్ల అప్పారావు,కన్వీనర్లు బొడ్డు దేముడు బాబు,గంట్ల లక్ష్మి,సోషల్ మీడియా కన్వీనర్ కంచిబోయిన సంతోష్, గృహసారధులు భాగ్యలక్ష్మి, రమణమ్మ, వాలంటీర్స్, తదితరులు పాల్గొన్నారు.

బేడీలతో పరారైన గంజాయి నిందితుడు

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: గంజాయి అక్రమ తరలింపు కేసులో పట్టుబడిన ఇద్దరు నిందితుల్లో ఓ నిందితుడు బేడీలతో పాటుగా పరార్ అయిన ఘటన నగరంలో అందర్నీ ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. దీంతో సంబంధిత స్టేషన్ సిబ్బంది ఉరుకులు పరుగులతో నగరంలో కొన్ని కీలక ప్రాంతాల్లో జల్లెడ పడుతున్నారని సమాచారం శుక్రవారం సాయంత్రం సంబంధిత నాల్గో పట్టణ పోలీసు స్టేషన్లో నింది తులకు సంబంధించిన అన్ని అంశా లతో ఎఫ్ఎస్ఐఆర్ సైతం నమోదు చేశారు శనివారం మధ్యాహ్నం కోర్టుకి తరలించాలని అనుకున్న సమయంలో ఇలా జరగడంతో చెమటలు పట్టించారు నిందితులు ఇద్దరూ పరారవ్వడానికి ముందే పథకంవేసుకున్నట్టు అందులో ఒకడి చేతికి బేడీలుఉంటుండగానే శని వారం ఉదయం సుమారు 6.45 గంటల సమయంలో స్టేషన్ నుంచి పరార్ అయిపోయాడు నిందితుడు బయటకు వచ్చి వచ్చిన వెంటనే హైవేకి సమీపంలో ఉన్న మండల కాలనీలోకి చొరబడ్డాడని సంబంధిత సిబ్బంది నిందితుడి వెంట పరుగులు పెట్టారు దీంతో సమీ పంలో స్థానికులు ఎరుపు రంగు టీషర్ట్, బిస్కెట్ కలర్ ప్యాంట్ వేసు కున్న ఓ యువకుడు అటుగా వెళ్లి నట్టు సమాచారం సైతం ఇస్తున్నారు నిందితుల్లో అనకాపల్లి జిల్లా రావి కమతం మండలం,చిన్న పాచిల గ్రామానికి చెందిన పప్పు నూకరాజు (27),చోడవరంమండలం,లక్ష్మీపురం గ్రామానికి చెందిన సియాదుల సత్తిబాబు(24)గా పోలీసులు గుర్తించారు నిందితులు ఇరువురు మత్తును కలిగించే (ద్రవ పదార్థంలో ఉన్న గంజాయి) లిక్విడ్ గంజాయిని విక్రయించే క్రమంలో 4 లీటర్లను స్వాధీనం చేసుకున్నారు అక్రమ రవాణా చేస్తూ రైల్వేస్టేషన్ సమీప బస్సెల్టర్ వద్ద ఉన్నారని వచ్చిన సమాచారం మేరకు నగర టాస్క్ ఫోర్స్ సిబ్బంది నిందితులను పట్టు కున్నట్టు సమాచారం దింతో సంబంధిత సిబ్బంది స్థానిక నాల్గోవ పట్టణ పోలీసు స్టేషన్ కు అప్పగించగా ఎఫ్ఎస్ఐఆర్ సైతం నమోదు చేసి కోర్టుకి తరలించే క్రమంలో ఈ ఘటన చోటుచేసుకుందని దీనిపై ప్రత్యేక బంధాలతో గాలిస్తున్నట్లు పోలీసులు తెలియజేశారు.

క్రీస్తు, సిలువ, పునరుద్ధరణ శాంతి ర్యాలీ

విశాలాంధ్ర -పెందుర్తి: పెందుర్తి మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వ ర్యంలో క్రీస్తు, సిలువ, పునరుద్ధరణ శాంతి ర్యాలీ వేపగుంట గ్రామం నుంచి పెందుర్తి జంక్షన్ లో ఉన్న ఐపీసీ చర్చ వరకు శనివారం ఉదయం నిర్వహించారు. వందలాదిమంది క్రిస్టియన్: సోదరీ సోదరీమణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెందుర్తి పాస్టర్స్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షులు బి. వరప్రసాద్, అధ్యక్షులు జాన్ రత్నం, కార్యదర్శి బి జాషువా మాట్లాడుతూ ఏసుప్రభు అనుగ్రహించిన రక్షణ మార్గాన్ని వివరించారు. ఏసు ప్రభువును నమ్ముకొని నమ్మకముగా జీవించిన వారికి ఆయన నిత్యజీవం అనుగ్రహిస్తాడని తెలియజేశారు. ఈ శాంతి ర్యాలీలో పాస్టర్ ఫెలోషిప్ ఉపాధ్యక్షులు కే. కాలేబు, కోశాధికారి యం.దేవ కుమార్, ఫెలోషిప్ కార్యవర్గ సభ్యులు, పెట్రన్స్, విశ్వాసులు పాల్గొన్నారు.

బూసుపల్లిలో మా నమ్మకం నువ్వే జగనన్న

నిర్వహించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ

ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి

విశాలాంధ్ర-జి.మాడుగుల: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జి.మాడుగుల మండలం బూసుపల్లిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో లిజగనన్నే మా భవిష్యత్తు... మా నమ్మకం నువ్వే జగన్‌లి కార్యక్రమం నిర్వహించారు. ఆ గ్రామంలో గడపగడపకు తిరుగుతూ మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లను వారి అనుమతితో అతికించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వారి అభిప్రాయాలను సేకరించారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పైన ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై వాలంటీర్ వ్యవస్థ పై ప్రజాభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల పొందుతున్న ప్రతి లబ్ధిదారుడ్ని కలుస్తూ మా నమ్మకం నువ్వే జగన్ నినాదాన్ని వినిపించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకట గంగరాజు, వైసీపీ మండల అధ్యక్షులు మత్స్యకొండ బాబు, ఎంపీటీసీ విజయ్ కుమారి, గృహసారథిలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

బంగారం కొనుగోలుదారులు 'హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్' గమనించాలి

విశాలాంధ్ర-విశాఖ సిటీ: బంగారు ఆభరణాలు కొనుగోలు విషయంలో హాల్ మార్క్ ఉన్న ప్రాధాన్యతను ప్రతి ఒక్క వినియోగదారులు గమనించాల్సిందిగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సంస్థ అధినేత పిలుపునిచ్చారు. ఈ మేరకు ఏప్రిల్ 1, 2023 నుండి 'హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్' లేని బంగారు ఆభరణాల అమ్మకాలను అనుమతించకూడదని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ తీసుకున్న నిర్ణయం ఆయన గుర్తు చేశారు. హాల్ మార్క్ తప్పనిసరి చేయడం మార్కెట్‌లో బంగారం విక్రయించే విధానాన్ని సమూలంగా మార్చడమే కాకుండా, తగిన సంస్కరణలను కూడా తీసుకొస్తుందన్నారు. దీంతో వినియోగదారుల స్వచ్ఛమైన బంగారం పొందడంతో పాటు వారి హక్కులు కాపాడినట్లు అయిందన్నారు. హాల్‌మార్కింగ్ కేంద్రాలలో ప్రతి ఆభరణంపై 'హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్' ముద్రించబడుతుందని తమ మలబార్ లో ప్రతి ఆభరణం హాల్ మార్క్ బిఐఎస్ ముద్ర కలిగి ఉంటుందని చెప్పారు.

జగన్ రెడ్డి ప్రభుత్వం మునిగిపోతున్న నావ

బుద్ధ నాగ జగదీష్

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: సొంత పార్టీ మంత్రులు ,ఎమ్మెల్యేలు ,నాయకులు, కార్యకర్తలు తుదకు సలహాదారులతో సహా జగన్ రెడ్డి పై నమ్మకం పోయిందని ఆ విషయం తేటతెల్ల మైన తర్వాతే నన్ను నమ్మండి అని గడపగడపకు వెళ్లి ఎమ్మెల్యేలను ప్రతి గ్రామం తిరగాలని బ్రతిమాలుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు జగన్ రెడ్డి పై విరుచుకుపడ్డారు. సొంత కుటుంబ సభ్యులైన తల్లి,చెల్లి,జగన్ రెడ్డి పై నమ్మకం లేక తెలంగాణలో స్థిరపడడానికి సిద్ధమయ్యా సొంత పార్టీని పెట్టుకుని రాజకీయం కొనసాగిస్తున్నారు. 2019 ఎన్నికల్లో డ్రామాలు చేసి విశాఖ విమానాశ్రయంలో కోడి కత్తి నాటకమాడి అమాయకుడైన శ్రీనును నాలుగు సంవత్సరాలుగా జైల్లో మగ్గు తున్నాడని ఇప్పటికీ ఆ కేసుకు ముఖ్యమంత్రి హోదాలో హాజరుకావాలని ఎన్ఐఏ కోర్టు ఆదేశాలు జారీ చేసిందని, జగన్ రెడ్డి ఎత్తులు కుయుక్తులు జిత్తులు మారే మనిషి అని జగన్ రెడ్డి పై నాగ జగదీష్ ధ్వజమెత్తారు. ఆంధ్ర కేఏ పాల్ గుడివాడ అమర్నాథ్ పిచ్చి పరాకాష్టకు చేరిందని చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా ఉత్తరాంధ్రకి ఏం చేశారని ప్రశ్నించడం చూస్తుంటే ఊసరవెల్లి రాజకీయాలు చేస్తున్న నీవు ప్రశ్నించడం దెయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందని, గత 4 సంవత్సరాలుగా విశాఖపట్నంలో ఒక అభివృద్ధి పని చేసి ఉద్యోగాలు గాని, సంపద సృష్టి గాని, ఒక్క రుజువైన ఉందా అని అమర్నాథ్ ప్రశ్నించారు. వైసిపి అధికారులకు వచ్చిన తర్వాత ఇది విశాఖ పరిపాలనా రాజధాని అవుతుందని చెప్పి,విశాఖ నగరంలో ఉన్న అత్యంత విలువైన భూములను జిల్లా కలెక్టర్ కార్యాలయం 2.94 ఎకరాలు, ప్రభుత్వ అతిథి గృహం 5.5 3 ఎకరాలు, జిల్లా శిక్షణ కేంద్రం చిన్న గదిలి 0.75 ఎకరాలు, మహారాణిపేట తహసిల్దార్ కార్యాలయం 2.35 ఎకరాలు, ఫారెస్ట్ గెస్ట్ హౌస్ వాల్తేర్ 2.08 ఎకరాలు , పాత డీఈవో ఆఫీస్ 5.41ఎకరాలు,రైతు బజార్ గోపాలపట్నం 2.16 ఎకరాలు, ప్రభుత్వ ఐటిఐ కాలేజీ 17.33 ఎకరాలు భూమి, పాలిటెక్నిక్ కాలేజీ కప్పరాడ 23.58,ఎకరాలు, రెవెన్యూ క్వార్టర్స్ రేసపువాని పాలెం 3 ఎకరాలు డైరీ ఫారం చిన గదిలి 30 ఎకరాలు సీతమ్మధార తా హసిల్దార్ ఆఫీస్ 1.00 ఎకరం ఎకార్డ్ యూనివర్సిటీ ఎండాడ 101.43 ఎకరాలు సెరికల్చర్ బక్కన్నపాలెం 4.00 ఎకరాలు, వికలాంగుల శిక్షణా కేంద్రం బక్కన్న పాలెం 10.00 ఎకరాలు, వందల ఎకరాల ప్రభుత్వ భూములను తాకట్టు పెట్టి వేల కోట్లు అప్పులు తెచ్చి దూబరా చేస్తు దోచుకుంటున్నారని, 32 వేల కోట్ల విలువగల గంగవరం పోర్టును 646 కోట్లకు ఎందుకు అమ్మి వేశారో పరిశ్రమల మంత్రి అమర్నాథ్ ప్రజలకు జవాబు చెప్పే ధైర్యం నీకుందా అని నాగ జగదీష్ ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు ఎడమ కాలవ, బాబు జగజీవన్ రామ్ సృజల స్రవంతికి ప్రాజెక్టు మీ ప్రభుత్వం నిర్వీర్యం చేసి ఉత్తరాంధ్ర ప్రజలను ఉత్తరాంధ్ర మంత్రులు నోరు మెదపకుండా చంద్రబాబు నాయుడు పేరు చెప్పుకొని బతికేస్తున్నారని ముఖ్యమంత్రి తప్ప, ఉత్తరాంధ్ర ప్రజల కోసం నిధులు అడిగే దమ్ము ధైర్యము మీకుందా అని నాగ జగదీష్ ప్రశ్నించారు. గత నాలుగు సంవత్సరాలుగా బట్టన్ నొక్కడం అప్పులు తేవడం పత్రికా ప్రకటనలకు ప్రైవేటు ఫ్లైట్లకు వేల కోట్లు చెల్లించడం రాష్ట్రానికి కావలసిన హక్కుల గురించి పోరాడే శక్తి లేక బలహీన ముఖ్యమంత్రిగా దేశంలోనే మొదట స్థానంలో ఉన్నారని నాగ జగదీశ్ ఎద్దేవా చేశారు. ఇక అరా కోర నిధులు తో ఉన్న జీవీఎంసీ నిధులను 125 కోట్లు అభివృద్ధి పేరుతో జి20 సమావేశాలకు ఖర్చు చేశారని, ప్రభుత్వం ఇవ్వవలసిన నిధులను జీవీఎంసీ ద్వారా దివాలా తీసి ప్రజల అభివృద్ధికి తూట్లు పొడుస్తున్నారని ఘాటుగా విమర్శలు చేశారు. విలేకరుల సమావేశంలో నడిపల్లి గణేశ్వరరావు, కుప్పిలి జగన్, బోడి వెంకటరావు, కోట్ని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారు

విశాలాంధ్ర-ఎటపాక: రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలే బుద్ధి చెబుతారని రంప చోడవరం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జి వంతల రాజేశ్వరి అన్నారు.అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలం గొమ్ము కొత్తగూడెం గ్రామంలో మండల గొమ్ము కొత్తగూడెం ఎంపిటిసి పాయం దేవి ఆధ్వర్యంలో శనివారం మన రాష్ట్రానికి ఇదేం కర్మ అనే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు.ప్రజల కష్టాలను తీరాలంటే టిడిపిని గెలిపించి తీరాలని ఆమె అన్నారు.వైసిపి పాలనలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంటే మన వైపు నిత్యావసర ధరలు అమాంతం పెంచడంతో ప్రజలు ఇదేం కర్మ అంటున్నారని,టిడిపి హయంలో గిరిజన యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో వైటిసి కేంద్రాలను ఏర్పాటు చేస్తే ఆ కేంద్రాలను వైసిపి ప్రభుత్వం మూసివేసిందని అని ఆమె అన్నారు.రైతు సంక్షేమ ప్రభుత్వమని చెప్పుకుంటున్న జగన్ సర్కార్ గిరిజన రైతుల నుంచి నేటి వరకు ధాన్యం కొనుగోలు చేసే పరిస్థితి లేదన్నారు. పంటలకు కనీసం మద్దతు ధర లేదని,ఏ రకంగా చూసిన గిరిజన సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆమె ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఎటపాక మండలం అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు,అరకు పార్లమెంటు అధికారి ప్రతినిధి మువ్వ శ్రీనివాస్,తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు,వైస్ ఎం పిపి దొంతు మంగేశ్వరావు, రంపచోడవరం నియోజకవర్గం రైతు అధ్యక్షులు కనూరి బుల్లెబాయి,ఏటపాక మండల కార్యదర్శి గొల్లపల్లి అప్పల స్వామి(శ్రీను),గ్రామ కమిటీ అధ్యక్షులు గుత్తా వెంకన్న,మరియు టీడీపీ నాయకులు సబ్బినేని వేణు గోపాల్,బొల్లా పుల్లయ్య,కంటే వివేకానంద,ఊకె అనురాధ,నెల్లిపాక్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కొర్శ భద్రమ్మ,టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు

చొప్పల్లి గ్రామాన్ని ఆర్ అండ్ ఆర్ లో చేర్చాలి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం: మండ లంలోని చొప్పల్లి గ్రామాన్ని పోలవరం ప్రాజెక్టు ముంపులో భాగంగా 41. 15 కాంటూరు లో చేర్చి ఆర్ అండ్ ఆర్ సర్వే చేసి గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని తే దే పా, సిపిఎం పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు శనివారం చొప్పల్లి గ్రామ ప్రజలతో టిడిపి సిపిఎ నాయకులు గ్రామ సభ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం వచ్చిన బ్యాక్ వాటర్ వలన మా చొప్పల్లి గ్రామం మునిగితే మా గ్రామ ప్రజలందరూ కూడా ఆస్తి నష్టపోయి రిజర్వ్ ఫారెస్ట్ వున్న అడవిలో సుమారు 3నెలలు అక్కడే తలదాచుకోవడం జరిగిందనీ మండల అధికారులకు మా చొప్పల్లి గ్రామం కనిపించకపోవడం గమనార్హంఅని అన్నారు, ఇప్పుడైనా ప్రభుత్వం రామవరం, ఎ వి గూడెం గ్రామాలతో పాటు మా గ్రామాన్ని ఫస్ట్ ప్రయారటి లో చేర్చగలరని వారు కోరుతున్నారు. ఈ సమావేశంలో చొప్పలి గ్రామా పెద్దలు, ప్రజలు, తెదేపా, సిపిఎం పార్టీ ల నాయకులు. పాల్గొన్నారు.

భక్తులకు, బాటసారులకు మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-చోడవరం: స్థానిక స్వయంభూ శ్రీ విఘ్నే శ్వర స్వామి ప్రాంగణంలో శనివారం పూసర్ల సందీప్ గారి ఆర్థిక ప్రోత్సాహం తో బాటసారులకు భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ ప్రారంభించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు తెలిపారు. వేసవికాలం లో ప్రజలు దాహార్తిని తీర్చడానికి ప్రతీ ఏడాది బాలగణపతి సంఘం ఆధ్వర్యంలో భక్తులు దాతలు సహకారంతో ఉచిత మజ్జిగ పంపిణీ చేపడు తున్నట్లు ఆలయ కార్య నిర్వాహణాదికారి ఎస్.వి.వి. సత్యనారాయణ మూర్తి తెలియజేశారు. మానవసేవయే మాధవ సేవ అను శుభ సంకల్పంతో చేపడుతున్న కార్యక్రమానికి దాతలు సహ కరించ వలసినదిగా వారు కోరుతున్నారు. కార్యక్రమం లో పూసర్ల సందీప్, స్వయం భూ శివాలయం ప్రధాన అర్చకులు కొడమంచిలి శ్రీనివాస రావు, వెంకటరావు, సంగీస మహేష్, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

రత్నగిరివాసుల కల సాకారం

ఎంపీపీ అనూష దేవి

విశాలాంధ్ర-చింతపల్లి : రక్షిత త్రాగునీటి పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని నీటిని వృధాగా పోకుండా వాడుకోవాలని ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. మండలంలోని చౌడుపల్లి పంచాయతీ బయలు కించంగి రత్నగిరి కాలనీలో 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన రక్షిత త్రాగునీటి పథకాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మోరి రవి ఆధ్వర్యంలో సర్పంచ్ లలిత, ఎంపీటీసీ సభ్యురాలు మీనా కుమారిలతో కలిసి ఆమె లాంచనంగా ప్రారంభించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా వైకాపా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి చొరవతో ఎన్నో ఏళ్లుగా గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా త్రాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న రత్నగిరి కాలనీవాసుల త్రాగునీటి కల సాకారం అయిందన్నారు. ఇటువంటి పథకాలు ఏర్పాటు చేయడం వైకాపా ప్రభుత్వం వల్ల మాత్రమే సాధ్యమన్నారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నదే వైకాపా లక్ష్యం అన్నారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి పథకాలతో వైకాపా ప్రభుత్వం ప్రజా మద్దతు పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రత్నగిరి కాలనీ వాసులు పాల్గొన్నారు.

చింతూరు లో రన్ ఫర్ జీసస్..

విశాలాంధ్ర -చింతూరు: చింతూరులో శనివారం రన్ ఫర్ జీసస్ అనే కార్యక్రమం నిర్వహించారు. నేటి సమాజంలో శాంతిని, క్రైస్తవులఐక్యతను నెలకొల్పడమే రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని గత కొన్ని సంవత్సరాలుగా ఆరాధన టీవీ ఛానల్ పిలుపు తో ప్రతి ఏటా ఈస్టర్ ఆదివారం ముందు రోజు శనివారం కార్యక్రమం దేశవ్యాప్తంగా ఆయా ప్రాం తాల్లో జరుగుతోందని రన్ ఫర్ జీసస్ చింతూరు మండల కో ఆర్డనేటర్ చదలవాడ కృపాకర్ తెలిపారు. ఈస్టర్ పర్వదినం సందర్భంగా లో శని వారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమం జరిగింది. ఈ ర్యాలీని స్థానిక సిఎస్ ఐ చర్చ్ పాస్టేట్ చైర్మన్ ఎం ఎసురత్నం ప్రారంభించారు. ఏర్రంపేట నుంచి ప్రారంభమైన రన్ ఫర్ జీసస్ ర్యాలీ చింతూరు శబరి నది వంతెన వరకు చతీస్ఘడ్ రాష్ట్రం లోని కుంట నుండి చట్టి వరకు కొనసాగింది. కార్యక్రమంలో పాల్ విజయన్ ,వాడే రాబర్ట్ ,జాన్ మార్క్ , సోడే పిలుప్పు , కొడమంచిలి నాగేశ్వరరావు మరియు యువతి యువకులు చిన్నారులు పాల్గొన్నారు.

కడుపునొప్పి తాళలేక వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండలం బడనాంపల్లి పంచాయితీ అమ్మిరేఖుల గ్రామానికి చెందిన ఎళ్ళెం వెంకటేశ్వర్లు అనే వ్యక్తీ కడుపునొప్పి తాళలేక పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు, రాజవొమ్మంగి ఎస్ ఐ టీజీఎన్ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు గురువారం మధ్యాహ్నం తీవ్రమైన కడుపునొప్పిని తాళలేక పురుగులమందు సేవించడని, అది గమనించిన కుటింబికీలు హుటాహుటిన రాజవొమ్మంగి ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించగ వైద్యులు ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్ కి రిఫరు చేశారని, అక్కడ వైద్యం పొందుతూ శుక్రవారం మృతి చెందాడని తెలిపారు, కాగ మృతుడికి భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలున్నారు, కుమారుడు ప్రస్తుతం అడ్డతీగల గురుకుల పాఠశాలలో చదువుతూ 10వ తరగతి పరీక్షలు రాస్తున్నాడు,

అగ్ని ప్రమాదంలో నష్టపోయిన కుటుంబాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : మండల కేంద్రం రేఖపల్లి సమీప గొల్లగూడెం గ్రామంలో రాత్రి జరిగిన అగ్ని ప్రమాదం లో అదే గ్రామంలోని పినబోయిన సాయిబాబాకు చెందిన ఇల్లు అగ్నికి అవుతయింది శనివారం బాదిత కుటుం బాన్ని రేఖపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పూ నేం సరోజిని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూ నేమ్ సత్యనారాయణ పలువురు నాయకులు బాదిత కుటుంబాన్ని పరామర్శించారు తక్షణం ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని పక్కా ఇల్లు మంజూరు చేయాలని రెవెన్యూ యంత్రాంగం నిత్యవసర సరుకులు అందించాలని ఆమె డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పంకు శ్రీరామమూర్తి వార్డు మెంబెర్ కృష్ణ వేణి సోలా ఏసు బాబు తదితరులు పాల్గొన్నారు...

వాకపల్లి మహిళలకి జరిగిన అన్యాయంపై ఉద్యమించాలి

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ఆంధ్ర-ఒడిశా బార్డర్ స్పెషల్ జోనల్ కమిటీ

విశాలాంధ్ర బ్యూరో-అల్లూరి జిల్లా : వాకపల్లి మహిళలపై పోలీసులు జరిపిన అత్యాచార కేసులో కోర్టు వారిని నిర్దోషులుగా ప్రకటించడంపై ఉద్యమించాలని మావోయిస్టు ఏపీ ఒడిస్సా స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ ఒక ప్రకటనలో కోరారు. వాకపల్లిలో 11 మంది ఆదివాసీ మహిళల పై పోలీసుల సామూహిక అత్యాచారం జరిగి 16 సంవత్సరాలు కావస్తున్నదని, ఈ కేసుపై ఆంధ్రప్రదేశ్లోని ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు ఇచ్చిన తీర్పులో ఈ ఘటనపై నియమించిన విచారణ కమిషన్ అధికారులలో ఒకరు చనిపోయారనీ, మరొకరు సరైన విచారణ నివేదికను ఇవ్వలేకపోయాడు కనుక అత్యాచారానికి పాల్పడ్డ పోలీసులు నిర్దోషులు అని ప్రకటించే తీర్పు ద్వారా రాజ్యం తన వర్గస్వభావాన్ని మరొకసారి బహిర్గతపర్చుకుందని అభిప్రాయపడ్డారు. ఈ వ్యవస్థలో నిరుపేదలైన ఆదివాసీలకూ, ముఖ్యంగా మహిళలకు న్యాయం జరగదని మరోసారి రుజువైందని ఆవేదన వ్యక్తపరిచారు. 2007, ఆగస్టు 21న వాకపల్లి గ్రామాన్ని నరహంతక ఏపీ గ్రేహౌండ్స్ పోలీసులు అర్ధరాత్రి చుట్టుముట్టి 11 మంది ఆదివాసీ మహిళలపై అత్యంత అమానవీయంగా సామూహిక అత్యాచారం జరిపారని, మాపై అత్యాచారం జరిగిందని బాధిత మహిళలు న్యాయం కోసం ప్రభుత్వానికి విన్నవించుకున్నా పోలీసులపై కనీసం కేసు పెట్టడానికి గానీ, విచారణ జరపడానికి గాని సిద్ధపడకుండా పోలీసులను రక్షించడానికి అత్యాచారమే జరగలేదని బుకాయించింది. ఈ ఘటనపై దేశ, రాష్ట్ర వ్యాపితంగా ప్రజలు, ప్రజాస్వామికవాదులు, ప్రజాసంఘాలు, మహిళలు, బాధిత మహిళలకు న్యాయం జరపాలని, దోషులైన పోలీసులను శిక్షించాలని పెద్దఎత్తున ప్రజాఉద్యమాన్ని నడిపారని గుర్తు చేశారు. అనేక నిజనిర్ధారణ బృందాలు వెళ్ళి స్వయంగా బాధిత మహిళలను కలిసి అత్యాచారం జరిగింది వాస్తవమని అనేక నివేదికల్ని వెలువరించాయి. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో కోర్టుల్ని ఆశ్రయించారన్నారు. గత 16 సంవత్సరాలుగా ఈ కేసు హైకోర్టు, సుప్రీంకోర్టు చివరకు ఎస్సీ ఎసీ ప్రత్యేక కోర్టులలో విచారణ జరుగుతూ వచ్చిందని, ఈ కేసు విచారణలో జరుగుతున్న జాప్యంలో జోక్యం చేసుకొని 2018లో సుప్రీంకోర్టు ఈ కేసును 6 నెలలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు విచారణ పూర్తి చేయాలని ఆదేశించిందని, అయినప్పటికీ ఈ కేసు ప్రారంభం నుండి చివరివరకు ప్రభుత్వం న్యాయ విచారణను ముందుకు సాగకుండా అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోపాటు, బాధిత మహిళల తరఫున కేసు వాదిస్తున్న న్యాయవాదులపై బెదిరింపులకు పాల్పడిందన్నారు. వారికి మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయని అక్రమకేసులు బనాయించి అడుగడుగున అడ్డుకున్నారని, పోలీసులు న్యాయ విచారణకు ఏనాడు కోర్టుకు హాజరు కాలేదన్నారు. ప్రభుత్వ అడ్వకేట్లు వారిని రక్షించడానికి కేసును ముందుకు సాగకుండా శక్తివంచన లేకుండా కృషి చేశారని ఆరోపించారు.

బాధిత మహిళల పై పోలీసులు అనేక వేధింపులకు పాల్పడ్డారని, ఈ విచారణ క్రమంలోనే 11 మంది బాధిత మహిళల్లో ఇద్దరు చనిపోయారని, అయినప్పటికీ గత 16 సంవత్సరాలుగా న్యాయం కోసం అలుపెరుగని పోరాటాన్ని కొనసాగించారన్నారు. ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా ఎన్నో బాధల్ని అనుభవించారని, ఈ న్యాయపోరాటంలో మొత్తం ఆదివాసీ సమూహం, హక్కుల సంఘాలు, మహిళా సంఘాలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, సామాజిక కార్యకర్తలు, నిజమైన ప్రజాపక్షపాతులు పాల్గొన్నారని, కానీ ప్రభుత్వం, న్యాయవ్యవస్థ, పోలీసు వ్యవస్థ కలిసి జరిపిన విచారణ, ఇచ్చిన తీర్పు వారి పోరాటాన్ని అపహాస్యం చేస్తూ అత్యంత బాధ్యతారాహిత్యంగా, నిర్లక్ష్యంగా వ్యవహరించి చివరకు తమ వర్గస్వభావాన్ని చాటుకుంటూ అత్యాచారం చేసిన పోలీసులను నిర్దోషులుగా ప్రకటిస్తూ తీర్పునిచ్చారని అభిప్రాయపడ్డారు. నిర్దోషులుగా ప్రకటిస్తూ కోర్టు ఇచ్చిన తీర్పులో చూపిన కారణాలు 'విచారణ చేపట్టిన అధికారులు సరైన నివేదిక ఇవ్వలేదనే సాకును చూపి అత్యాచారానికి పాల్పడ్డ పోలీసులు నిర్దోషులని ప్రకటించడం అత్యంత హాస్యాస్పదమైందని, విచారణ నివేదిక రాకపోతే మళ్ళీ విచారణ చేపట్టడానికి కోర్టు ఎందుకు ప్రభుత్వాన్ని ఆదేశించలేరని ప్రశ్నించారు. 'ఆదివాసీ ఉద్ధారకులం మేమేనని కపటప్రేమను ఒలకబోస్తూ వారి ఓట్లతో అధికారంలోకి వచ్చిన పాలకపార్టీలు ఈ తీర్పుపై మౌనం వహిస్తూ తన నిజ స్వరూపాన్ని పెట్టుకుందన్నారు. పోలీసులు తమ వీర విజయంగా సంబరాలు చేసుకుంటున్నారని, అంటే ఈ వ్యవస్థలో ఆదివాసీలకూ, దళితులకూ, మతమైనారిటీలకూ, పీడిత వర్గాలకు న్యాయం జరగదని ఎన్నోసార్లు రుజువైనట్లుగానే ఈ తీర్పు కూడా మరోసారి దాన్నే చాటిచెప్పిందని ఆవేదన వ్యక్తపరిచారు. అహంతో వ్యవహరిస్తున్న ప్రభుత్వం, పోలీసు తదితర యంత్రాంగాలను నిలదీస్తూ అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామికవాదులు, ప్రగతిశీలశక్తులు, విద్యార్థి మేధావులు, మహిళలు, హక్కుల సంఘాలు, ఆదివాసీలు సంఘటితమై బలమైన క్రియాశీలక ప్రజాఉద్యమాన్ని నిర్మించవలసిందిగా మావోయిస్టు నేత గణేష్ ఆ ప్రకటనలో కోరారు.

రెసిడెన్షియల్ రియల్ ఎస్టేట్‌లో ప్రవేశించిన బిర్లా ఎస్టేట్స్

విశాలాంధ్ర-విశాఖ సిటీ: ఆదిత్య బిర్లా గ్రూప్‌కు చెందిన రియల్ ఎస్టేట్ విభాగం, బిర్లా ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్, పూనె రియల్ ఎస్టేట్ మార్కెట్‌లోకి ప్రవేశించింది. పూనెలోని సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్‌లో సంగంవాడీ వద్ద 5.76 ఎకరాల భూమిని సుదర్శన్ కెమికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఎస్‌సీఐఎల్) నుంచి బిర్లా ఎస్టేట్స్ కొనుగోలు చేయడం ద్వారా ఈ మార్కెట్‌లో ప్రవేశించింది. పూనెలో ప్రీమియం లొకేషన్‌లో ఉన్న ఈ భూమికి 2500 కోట్ల రూపాయల రెవిన్యూ సృష్టించే అవకాశాలున్నాయి. ఈ కంపెనీ ప్రీమియం రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌ను ఇక్కడ అభివృద్ధి చేయడానికి ప్రణాళిక చేసింది. సమకాలీన జీవనశైలి పరంగా నూతన బెంచ్‌మార్క్‌ను ఇది ఏర్పరచనుంది. బిర్లా ఎస్టేట్స్ ఎండీ కె టి జితేంద్రన్ మాట్లాడుతూ "పూనె మార్కెట్‌లో ప్రవేశించడం ద్వారా, బిర్లా ఎస్టేట్స్ ఇప్పుడు అత్యంత ఉత్సాహపూరితమైన దశలోకి ప్రవేశించింది. ఇప్పటికే ఎంఎంఆర్ (ముంబై మెట్రోపాలిటన్ రీజియన్), బెంగళూరు మరియు ఎన్‌సీఆర్ (నేషనల్ క్యాపిటల్ రీజియన్) మార్కెట్‌లలో తమదైన మార్కెట్‌ను ఇది సృష్టించుకుందని అన్నారు.

సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసులు

విశాలాంధ్ర-మాకవరపాలెం : మాకవరపాలెం మండలం శెట్టిపాలెం పంచాయతీ పరిధిలో ఈ నెల 3న పెన్షన్ నగదు చోరీకి గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరు కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు మాకవరపాలెం ఎంపిడిఒ అరుణశ్రీ తెలిపారు. సచివాలయ కార్యదర్శి నవ్యశ్రీతో పాటు పంచాయతీ కార్యదర్శి రాజారావుకి షోకాజ్ నోటీసులు ఇచ్చామని పేర్కొన్నారు. పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు.

జనసేన నాయకులు శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయ నిర్మాణానికి 10,116 విరాళం

విశాలాంధ్ర -దేవరావల్లి: మండలంలో కొత్తూరు ముత్యాల మ్మపాలెం గ్రామంలో గ్రామస్తులు మాడుగుల నియోజక వర్గ జనసేన నాయకులు రాయపురెడ్డి కృష్ణ,గొర్రుపోటు రామ్మూర్తి నాయుడు కి సాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తూరు ముత్యాలమ్మపాలెం గ్రామంలో నూతనం గా నిర్మిస్తున్న శ్రీ పైడితల్లి అమ్మవారి దేవాలయం కొరకు విరాళంగా 10,116 రూపాయల చెక్కు ను దేవరాపల్లి మండలం జనసేన నాయకులు, గ్రామస్తులు సమక్షంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకి అందజేశారు. గ్రామానికి వున్న మంచీ నీటి సమస్యను రాయపురెడ్డి కృష్ణ కు తెలియజేశారు.కృష్ణ ఈ సమస్య ను సంబంధిత అధికారులు దృష్టి తీసుకువెళ్ళి సమస్య పరిష్కారించే విధంగా ప్రయత్నిస్తామన్నారు.

రబీ పంటలకు డొంకరాయి నీరు నిలిపివేత

ఏపి జెన్‌కో ఎస్ఈ ప్రశాంత్‌కుమార్ వెల్లడి

విశాలాంధ్ర-జికేవీధి : గోదావరి డెల్టా రబీ పంటలకు డొంకరాయి జలాశయం నుంచి విడుదల చేసే నీటిని నిలిపివేయడం జరిగిందని సీలేరు కాంప్లెక్స్ ఏపి జెన్‌కో సూపరిండెంటెంట్ ఇంజనీర్ కెకెవి.ప్రశాంత్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ పంటలకు డొంకరాయి జలాశయం నుంచి ఈ ఏడాది విద్యుత్ ఉత్పత్తి లేకుండా 13.3 టిఎంసిల నీటిని విడుదల చేశామన్నారు. ప్రస్తుతం గోదావరి డెల్టాకు పొల్లూరు జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి అనంతరం విడుదలైన నీరు మాత్రమే వస్తుందన్నారు. బలిమెలలో ఆంధ్రా వాటాగా ప్రస్తుతం 11 టిఎంసిలు ఉన్నాయని, అలాగే సీలేరు, డొంకరాయిలో నాలుగున్నర టిఎంసిలతో కలిసి మొత్తం 15.5 టిఎంసిలు ఉన్నట్టు ఆయన తెలిపారు. బలిమెల నుంచి ప్రస్తుతం ఆంధ్రా వాటాగా శుక్రవారం నుంచి 1500 క్యూసెక్కుల నీటిని గుంటవాడ జలాశయంలోకి తీసుకుంటున్నామన్నారు. విద్యుత్ కేంద్రాలకు నీటి కొరత లేకుండా చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు.

లక్కవరంలో ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ

విశాలాంధ్ర-చోడవరం : మండలంలోని లక్కవరం గ్రామంలో గడిచిన 20 రోజుల నుండి ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ పనులు చేపడుతున్నట్లు గ్రామ సర్పంచ్ శీరంరెడ్డి దేముడమ్మ తెలియజేసారు. ఈ సందర్భముగా ఆమె శనివారం విలేఖరులతో మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు అంటు వ్యాధుల బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే ప్రజలు అందరూ త్రాగు నీరు, ఆహారపు అలవాట్లులో తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. వ్యాధుల నివారణే మంచి మార్గమని ప్రతీ ఒక్కరూ ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్పెషల్ డ్రైవ్ లో పంచాయతీ చేపడుతున్న శానిటేషన్ పనులను వై.సి.పి. నాయకులు శీరంరెడ్డి వెంకట రమణ (శ్రీను) శనివారం పర్యవేక్షించి, సిబ్బందికి తగిన సూచనలు చేశారు.

కోటి రూపాయలతో చౌడిపల్లి - కొత్తపాలెం రహదారి నిర్మాణం

ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-పాడేరు: మండలంలోని చౌడపల్లి నుంచి కొత్తపాలెం రహదారి నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరయ్యాయని ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. ఈ రహదారి నిర్మాణానికి శనివారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చౌడపల్లి నుంచి కొత్తపాలెం వయా ఒంటిపాక, జోడూరు, గొప్పూరు గ్రామాలను కలుపుకొని ఉండే ఈ రహదారి నిర్మాణం పూర్తయితే ఆయా గ్రామాల ప్రజలందరికీ ఈ ప్రభుత్వం నుంచి గొప్ప మేలు జరిగినట్టు అవుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో నాలుగేళ్ల కాలంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఒకపక్క సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూనే మరోపక్క అభివృద్ధికి కూడా ప్రాధాన్యమిస్తున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు.అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యతలో ఉంటాయని తెలిపారు. నియోజకవర్గంలో ఎక్కడెక్కడ మౌలిక వసతులు కల్పనకు అవసరముందో అన్నిచోట్లా వాటి ఏర్పాట్లకు చర్యలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, స్థానిక సర్పంచ్ పాంగి రాంబాబు, వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ మినుముల సరస్వతి, ఏఎంసీ చైర్మన్ కూతంగి సూరిబాబు, మండల అధ్యక్షులు సీదరి రాంబాబు, లిసర్పంచ్ లులి గెమ్మిలి అప్పలకొండ బాబు, కిల్లు పరమేశ్వరి గబ్బాడ చిట్టిబాబు, ఎంపీటీసీలులి చిప్పాడ మీనా, గుంటూరు నరసింహమూర్తి, సీనియర్ నాయకులు సీదరి మంగ్లన్న దొర, వేమల గోపి, మినుముల కన్నాపాత్రుడు, మోద బాబురావు, పాంగి ఈశ్వరరావు దాసురు గంగరాజు, పామర్తి కొండమ్మ , కృష్ణ, పాంగి నవీన్ ,పాంగి చిట్టిబాబు మోదపల్లి సర్పంచ్ కొర్రా మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన హక్కులు, చట్టాలకు తూట్లు పొడుస్తున్న వైసిపి

విశాలాంధ్ర-హుకుంపేట: మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి చైర్‌పర్సన్ పాచిపెంట శాంత కుమారి ఆధ్వర్యంలో నిరాసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా వైసీపీ పార్టీ గిరిజనులకు వెన్నుపోటు పొడుస్తూ ఆదివాసులకు కల్పించిన రాజ్యాంగాన్ని మారుస్తూ అన్యాయంగా బోయ, బెంతు ఒరియా బిసిఎ గిరిజనేత్రుల కులస్తులకు గిరిజన ఉపకులంలో చేర్చడాన్ని త్రీవంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. వైసిపి పార్టీ ఈ నాలుగు సంవత్సరాలలో అధికారం వచ్చినప్పటినుండి గిరిజన హక్కులు, చట్టాలకు తూట్లు పొడుస్తూనే ఉన్నారని రాష్ట్రంలో ఉన్న గిరిజన శాసనసభ్యులు, ఎస్టీ చైర్మన్ గిరిజన హక్కులు,చట్టాలు కాపాడటంలో పూర్తిగా విఫలమయ్యారని మండిప డ్డారు. ఇప్పటికైనా మేల్కొని ఈ పోరాటానికి ముందుకొచ్చి మీయొ క్క అధికారాన్ని, చిత్తశుద్ధిని నిరూ పించుకోవాలని ఆమె కోరారు.జీ. ఓ ఎంఎస్ నెంబర్ 3 రద్దు చేసి. నాలు గు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ దీని మీద ఎటువంటి చలనము లేదు వైసిపి పార్టీ. గిరిజనులకు దగా, మోసము చేస్తుందని గిరిజన విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కూ ల్ పథకాన్ని రద్దు చేసి గిరిజన విద్యార్థులకు అన్యాయంచేసింది. ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి గిరిజనులకు మోసం చేశా రు. ఐటీడీఏ పరిధిలో బ్యాక్ లాగ్ పోస్టులు. ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వాలంటీర్లను నియమించ కుండా పోవడం కారణంగానే అనేక ఆశ్రమ పాఠశాలలో మృత్యువాత పడ్డారని

ఆశ్రమ పాఠశాలలో మృతి చెందిన విద్యార్థి, విద్యార్థుల కుటుంబాలకు వైసిపి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం కల్పించాలినీ ఆమె డిమాండ్ చేశారు.ఆదివాసి గ్రామంలో జరు గుతున్న శిశు మరణాలకు వైసిపి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్టీ విభాగం జనరల్ కార్యదర్శి కిముడు ఆదినా రాయణ, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్య క్షులు పూజారి రామారావు, మండల మహిళా వైస్ ప్రెసిడెంట్ సిదరి రాద లక్ష్మి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు పెలుమల కంతిరాజు, సీనియర్ నా యకుడు కూడా రామలింగం, కాంగ్రె స్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కుంటుపడుతున్న విద్యావ్యవస్థ

- అధికారుల నిర్లక్ష్యం... - గిరిజన విద్యార్థులకు శాపం...

విశాలాంధ్ర-పాడేరు: ఐటిడిఏ పరిధిలోని నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లోని విద్యావ్యవస్థ దిన దినంగా కుంటు పడుతుందని, గిరిజన ప్రజా సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పాఠశాల్లో ప్రతి ఏటాను సుమారుగా 50వేల మంది గిరిజన విద్యార్థులు విద్యను అభ్యశిస్తున్నారు. గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గిరిజన విద్యార్థులకు విద్యా బోధన, వసతి, మౌళిక సదుపాయాలు కల్పనకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వందల కోట్ల రూపాయలు నిధులు విడుదల చేస్తున్నాయి.ప్రభుత్వాలు గిరిజన విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నాయి.గిరిజన విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు, గిరిజన ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు గాను ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించే గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు(విద్యా), విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుండంతో గిరిజన సంక్షేమ శాఖ విద్యావ్యవస్థ నిర్వర్యం అవుతుందని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఐటిడి ఎ,గిరిజన సంక్షేమ శాఖ ఉన్నాతాధికారులు పర్యవేక్షణ లోపాలు, కారణంగా గిరిజన విద్యా ప్రభుత్వాలు ఆశించిన స్థాయి మేరకు అమలు కావటం లేదని వాపోతున్నారు.ఏజెన్సీ నాణ్యమైన విద్యను అందించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యావ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించిన, అందుకు తగ్గ సత్ఫలితాలు దక్కడం లేదన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయ బోధన విధానాలు సక్రమంగా లేని కారణంగా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావటం లేదంటున్నారు. విద్యా బోధనలు కొరకు ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ కల్పించిన, వారి బోధనలో మార్పులు రాకపోవడంతో గిరిజన విద్యార్థులు బంగారు భవిష్యత్ లు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు నెలకొని ఉన్నాయి.రాష్ట్ర ప్రభుత్వం సర్కార్ బడుల్లో నాడు -నేడులో పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్ది, కార్పొరేట్ విద్యా బోధన అందించే విధంగా కృషి చేస్తున్న, ఉన్నతా అధికారుల నిర్లక్ష్యంతో నోచుకోవటం లేదు. ప్రస్తుతం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహణ జరుగుతుంది.విద్యార్థులకు సరైన విద్యబోధన లేని కారణంగా విద్యార్థులు పరీక్షలు రాసేందుకు లబోదిబోమంటున్నారని, పరీక్షలు ఒత్తిడి ఆయా సబ్జెక్టు ఉపాధ్యాయుల మీద పడకుండా, పరీక్ష కేంద్రాలు లోలోపల మాల్ ప్రాక్టీస్ చేస్తున్నారని బహిరంగంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. గతంలో అధికారులు(డి డి) గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యావ్యవస్థను పటిష్టపరిచి బోధనను మెరుగుపరిచేవారని,ప్రస్తుతం ఉన్న అధికారులు(డి డి) గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాల పర్యవేక్షణ గాని విద్య వ్యవస్థపై పరిరక్షణ గాని లేకపోవడంతో ఐటీడీఏ పరిధిలో నిర్వహించబడుతున్న ఆశ్రమ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పదో తరగతి పరీక్ష సమయంలో వారికి పెట్టె డైట్ భోజనంలో కోతలు పెట్టి,విద్యార్థుల నుంచి రుసుములు డబ్బులు వాసులు, చేసి పాఠశాలల నిర్వాహకులు పదో తరగతి పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ కి ప్రోత్సహిస్తున్నారని బహిరంగంగా గుసగుసలు వినిపిస్తున్నాయి.హుకుంపేట మండలంలో బాకూరు పదవ తరగతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాల నిఘా లేకపోవడం ఆయా కేంద్రాలు వద్ద మాల్ ప్రాక్టీస్ జరుగుతుందని పలువురు ఉపాధ్యాయ వర్గాలే చెవులు కోరుకుంటు మాట్లాడుకుంటున్నారు.అధికారులు నిర్లక్ష్య ధోరణి లేకుండా, లాలూచీలకు పాల్పడకుండా గిరిజన విద్యార్థులకు ఉజ్వలా భవిష్యత్ అందించాలని, ఉపాధ్యాయులు విద్యా బోధనలు పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించి గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా కృషి చేయాలని విద్యార్థుల తల్లితండ్రులు, ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు,మేధావులు కోరుతున్నారు.జిల్లా ఉన్నత స్థాయి అధికారులు గిరిజన విద్యా పట్ల ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని, గిరిజన విద్యపై దృష్టి సాధించాలని కోరుతున్నారు.

శబరి వంతెనపై రెండు ఆటోలు ఢీ : 16 మందికి గాయాలు...

- ముగ్గురి పరిస్థితి విషమం -108లో భద్రాచలం తరలింపు

విశాలాంధ్ర-చింతూరు: చింతూరులోని శబరి నది బ్రిడ్జిపై ఒక ఆటో, మరో ట్రాలీ ఆటో ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో 16 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. అందులో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. వీరిని మెరుగైన వైద్యం కోసం భద్రాచలం అంబులెన్స్ లో తరలించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. చింతూరు చెందిన 15 మంది వ్యవసాయ కూలీలుఏ పి 05టి పి5930, అనే ఆటోలో ప్రతిరోజు మిర్చి కోయడానికి వెళ్లి వస్తుంటారు. ఇదే క్రమంగా శనివారం కూనవరం వెళ్లి తిరిగి వస్తుండగా శబరి బ్రిడ్జిపై కి రాగానే ఎదురుగా వస్తున్న ర్యాలీ ఆటో బలంగా ఢీకొంది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న15 మందితోపాటు, ట్రాలీ ఆటోలో ప్రయాణిస్తున్న వ్యక్తి గాయాల పాలయ్యాడు. ఆటో డ్రైవర్ రమేష్, కోట్ల హర్షవర్ధన్, వెంకట్ కు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని భద్రాచలం 108 వాహనం ద్వారా తరలించారు. మరో 13 మంది కురసంకుమారి,పోసమ్మ, మడకం నాగమణి, అచ్చమ్మ, వరలక్ష్మి, సుధ, మడకం రాములమ్మ, సుబ్బారావు, రవ్వ కిట్టమ్మ, పొట్ట బత్తుల రమణమ్మ, ఎర్ర%శీ% మహాలక్ష్మి, పినబోయిన ఇందిర, సోడే భద్రమ్మ లు చింతూరు ఏరియా ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు. క్షతగాత్రులు మొత్తం చింతూరు వాసులు కావటంతో ఆస్పత్రిలో చూడటానికి వచ్చిన ప్రజలు తో నిండిపోయింది. క్షతగాత్రులను చూడటానికి ఆస్పత్రికి వెళుతున్న క్రమంలో ఎదురెదురు ద్విచక్ర వాహనాలు ఢీకొని చింతూరుకు చెందిన ఎర్రం యోహాను, దిలీప్ అనే యువకులకు గాయాలయ్యాయి. చింతూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు సాగిస్తున్నారు.

జగనన్నే మళ్ళీ రావాలి...గిరిజన గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలి

గొందిపాకల ఎంపిటిసి సభ్యుడు మోహనరావు

విశాలాంధ్ర-చింతపల్లి : 2024 సార్వత్రిక ఎన్నికలలో జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలని, గిరిజన గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలని గొందిపాకల ఎంపిటిసి సభ్యుడు తాంబేలి మోహనరావు అన్నారు. సచివాలయం కన్వీనర్ పోటూకురి బెన్నా స్వామి తో కలిసి గొడుగుమామిడి, సమగిరి తదితర గ్రామాలలో జగనన్నే మా భవిష్యత్తు, జగనన్నే మా నమ్మకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి జగనన్న ఫోటోతో ఉన్న స్టిక్కర్లను అంటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగేళ్ల కాలంలో ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీలలో ఇప్పటివరకు 98% హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు. జగనన్న విద్యా దీవెన, అమ్మ ఒడి, రైతు భరోసా, జగనన్న చేయూత, నాడు నేడు వంటి పథకాలతో దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని పథకాలను ఆంధ్రప్రదేశ్ లో అమలు చేస్తూ, ప్రతి లబ్ధిదారులకు చేరే విధంగా గ్రామ సచివాలయ, వాలంటరీ వ్యవస్థలను ఏర్పాటు చేసి వాటి ద్వారా సంక్షేమ పథకాలను ఇంటింటికీ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైకాపా ప్రభుత్వం అన్నారు. ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష తెదేపా అనేక విధాలుగా దుష్ప్రచారాలు చేస్తుందని ఆయన దుయబట్టారు. ప్రజలు వాటిని నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గృహ సారథులు మసిడి ఈశ్వరరావు, మాతే రాజు, కూడా లక్ష్మి, వాలంటీర్ సింబోని కృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.